విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181 8309605189


# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 163 | volume: 1, Issue:163 | శనివారం 10 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఓడియన్ మాల్ ప్రారంభం



**– ఏఐ ఇంటిగ్రేటెడ్ తొలి మల్టీప్లెక్స్...**

**– ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం, మంత్రులు...**

**హైదరాబాద్:** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నిర్మించిన ఓడియన్ మాల్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతతో ఏఐ ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ మల్టీప్లెక్స్‌గా ఈ మాల్‌ను తీర్చిదిద్దారు.నిఈ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వినోద రంగానికి ఇది కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందని వారు పేర్కొన్నారు.నిఏఐ ఆధారిత సాంకేతిక వ్యవస్థలతో ప్రేక్షకులకు మెరుగైన అనుభూతి అందించేలా మల్టీప్లెక్స్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సినిమా వీక్షణతో పాటు షాపింగ్, వినోద సదుపాయాలు ఒకే చోట అందుబాటులోకి రావడంతో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం పెరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు.

## రూ.3.17 కోట్లతో ఇల్లెందు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**– పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శ్రీకారం...**

**– ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధ అభివృద్ధి...**

**– మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...**

**ఇల్లెందు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో రూ.3.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.నిపట్టణంలోని 1, 4, 7, 8, 9, 18, 22, 24 వార్డులలో సీసీ రోడ్లు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.నిఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇల్లెందు పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.నికాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లెందు మున్సిపాలిటీకి అభివృద్ధి వేగం పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

## ఉర్దూ యూనివర్సిటీ భూములపై కాంగ్రెస్ కన్ను



**హైదరాబాద్:** నంది నగర్ నివాసంలో కేటీఆర్ మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని విద్యార్థులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు.నిదేశంలో హైదరాబాద్‌కు తలమానికంగా ఉన్న ఏకైక ఉర్దూ సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని విద్యార్థులు ఆరోపించారు. విశిష్టమైన విద్యాసంస్థను రియల్ ఎస్టేట్ అవసరాల కోసం వాడాలని చూస్తోందని, యూనివర్సిటీ భూములను గుంజుకోవడాన్ని ఒక ప్రక్రియలా కొనసాగిస్తోందని విమర్శించారు. గతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన సుమారు 400 ఎకరాల భూముల విషయంలోనూ ఇదే తత్వం కనబడిందని తెలిపారు.నిఈ అంశంపై స్పందించిన కేటీఆర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సీరియల్ ల్యాండ్ స్నాచర్‌లా వ్యవహరిస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యా సంస్థల భూములను తీసుకుని రియల్ ఎస్టేట్ బ్రోకర్ మాదిరిగా పాలన సాగించడం దారుణమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం వల్ల తాత్కాలికంగా ఆగినా, పది వేల కోట్ల రూపాయల భూ కుంభకోణంపై ఇప్పటివరకు కేంద్రం విచారణ చేపట్టకపోవడం విచారకరమని అన్నారు.నిఉర్దూ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అవసరమైతే ఢిల్లీలోనూ పోరాటం చేస్తామని, రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. రాబోయే తమ ప్రభుత్వంలో యూనివర్సిటీ విస్తరణకు అవసరమైన నిధులు కేటాయించి అండగా నిలబడతామని స్పష్టం చేశారు.నిమైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మైనార్టీ విద్యార్థులు చదువుతున్న యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమేనా మీ సంరక్షణ అని ప్రశ్నించారు. భవిష్యత్ విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్న యూనివర్సిటీ భూములను ఖాళీగా చూపించి కబ్జా చేయడం విద్యా వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు.

## దేశంలో తొలిసారి ఆన్‌లైన్‌లో సైబర్ నేర ఎఫ్ఐఆర్ నమోదు




**హైదరాబాద్:** దేశంలో తొలిసారిగా సైబర్ నేరాల బాధితులు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలుగా హైదరాబాద్ పోలీసులు 'సీమిత్ర' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చేపట్టిన ఈ 'సీమిత్ర' వర్చువల్ హెల్ప్‌డెస్క్ ద్వారా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయవచ్చు.నిడిజిటల్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ నేరాల ఫిర్యాదు ప్రక్రియను సులభంగా, వేగంగా, పౌరులకు అనుకూలంగా మార్చడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా అధికారులు తెలిపారు. 'సీమిత్ర' ద్వారా ఫిర్యాదును చట్టబద్ధమైన ఎఫ్ఐఆర్‌గా మార్చే ప్రక్రియ మొత్తం బాధితులకు పూర్తి స్థాయిలో సహాయం అందిస్తారు.నిసీమిత్ర విధానం ఇలా ఉంటుంది. ముందుగా బాధితులు జాతీయ సైబర్ నేర హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయవచ్చు లేదా సైబర్ నేరాల వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అనంతరం హైదరాబాద్ సిటీ పోలీసులకు చెందిన వర్చువల్ పోలీస్ అధికారులు ఫిర్యాదుదారుని సంప్రదిస్తారు. కృత్రిమ మేధస్సు ఆధారంగా న్యాయపరంగా సరైన ఫిర్యాదు ముసాయిదాను తయారు చేసి బాధితునికి పంపిస్తారు.నిఆ ముసాయిదాను బాధితుడు ముద్రించి, సంతకం చేసి పోస్టు లేదా కొరియర్ ద్వారా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ బషీర్‌బాగ్కు పంపించాలి. ఇందుకోసం డ్రాప్‌బాక్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నమోదు వివరాలను బాధితుడికి సందేశం ద్వారా తెలియజేస్తారు.నిపోలీసింగ్‌లో సాంకేతికతను వినియోగిస్తూ ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే హైదరాబాద్ సిటీ పోలీసుల లక్ష్యమని అధికారులు తెలిపారు. 'సీమిత్ర' ప్రారంభం సైబర్ భద్రతను పెంపొందించడంలో, ఆన్‌లైన్ మోసాలపై న్యాయం పొందడంలో కీలకమైన ముందడుగుగా నిలుస్తోందని పేర్కొన్నారు.

## కాల్ ఫార్వార్డ్ స్కామ్‌తో జాగ్రత్త




**హైదరాబాద్:** కాల్ ఫార్వార్డింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీస్ హెచ్చరించింది. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి "పార్సెల్, డెలివరీ, ఆఫర్, బ్యాంక్ అప్‌డేట్" వంటి కారణాలు చెప్పి బాధితులను మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.నిఈ స్కామ్‌లో భాగంగా మీ కాల్ ఫార్వార్డింగ్‌ను మీకు తెలియకుండానే ఆన్ చేసేలా 21 నంబర్‌ను డయల్ చేయమని చెప్పి మోసానికి పాల్పడుతున్నారు. ఒకసారి కాల్ ఫార్వార్డింగ్ యాక్టివ్ అయితే, మీకు వచ్చే కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ సమాచారం మోసగాళ్లకు చేరే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు.నిడెలివరీ పర్సన్, కాల్ సెంటర్ అంటూ నమ్మించి సూచించిన నంబర్లు డయల్ చేయవద్దని, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. మీకు తెలియకుండానే కాల్ ఫార్వార్డింగ్ ఆన్ అయ్యిందని అనిపిస్తే వెంటనే సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఆఫ్ చేయాలని సూచించారు.నిసైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఎవరికైనా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, ఫోన్ సెట్టింగ్స్‌కు సంబంధించిన సమాచారం ఇవ్వకూడదని, ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలంగాణ పోలీసులు ప్రజలకు సూచించారు.

## ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యం కేటాయింపులో లంచం



**వనపర్తి:** వనపర్తి జిల్లాలో ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యం కేటాయింపు వ్యవహారంలో లంచం తీసుకుంటూ ఇద్దరు నిందితులు తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడ్డారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (అకౌంట్స్)గా, జిల్లా ఇన్‌ఛార్జ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుంభ జగన్ మోహన్‌తో పాటు ప్రైవేట్ డ్రైవర్ లావుడ్యా లక్ష్మణ్ నాయక్‌ను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు.నిఫిర్యాదుధారునికి వనపర్తి జిల్లాలో ఉన్న రైస్ మిల్లుకు ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయించేందుకు రూ.50,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ముందుగా అందిన ఫిర్యాదు ఆధారంగా ప్రణాళిక రూపొందించి ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అనిశా అధికారులు తెలిపారు.నిప్రభుత్వ సేవల పేరుతో లంచాలు కోరడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు స్పష్టం చేశారు. నిందితులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.నిఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు భయపడకుండా అనిశాను సంప్రదించాలని అధికారులు సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1064 ద్వారా, వాట్సాప్ నెంబర్ 9440446106, ఫేస్‌బుక్, ఎక్స్ ఖాతాలు, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుధారులు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అనిశా భరోసా ఇచ్చింది.

# టి.ఎస్. సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు**

**–అన్నదాన కార్యక్రమం నిర్వహించారు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జనవరి 9 మన వార్త:** బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా



పరిధిలోని వెంకటపురం డివిజన్లో శుక్రవారం అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకలను టీ.ఎస్. సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణంలో జరిపారు. జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక కార్యక్రమాల మేళవింపుగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి వాణి హాజరై వేడుకలకు మరింత వైభవాన్ని చేకూర్చారు. ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన సేవలు అందరికీ ఆదర్శమని ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఎం. శశికళ మాట్లాడుతూ, 60 ఏళ్ల వయసులో కూడా యువతకు ఆదర్శంగా నిలుస్తూ రాజకీయ, సామాజిక సేవలో చురుకుగా కొనసాగడం అభినందనీయమని అన్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, అంకితభావం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయనకు మరెన్నో జన్మదినాలు ఆరోగ్యంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల సందర్భంగా వెంకటాపురం డివిజన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన నేతలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. మొత్తం మీద మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు ప్రజల ప్రేమాభిమానాలు, నాయకుల సన్మానాల మధ్య ఘనంగా, ఉత్సాహభరితంగా ముగిశాయి. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన సేవలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షించారు.

# అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్లో ఈ వేస్ట్ స్పెషల్ డ్రైవ్

**–సోమవారం, మంగళవారం ప్రత్యేక కార్యక్రమం: డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు...**

**–మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 9 మన వార్త:** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో ఈ వేస్ట్




(ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) సేకరణ కోసం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ను సోమవారం, మంగళవారం రోజుల్లో నిర్వహిస్తున్నట్లు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు తెలిపారు. నగరాన్ని శుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రధాన లక్ష్యంగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలో ఉపయోగం లేకుండా పాడైపోయిన పాత టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ భాగాలు, మిక్సీలు, ఫ్యాన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులనే ఈ-వేస్ట్‌గా పరిగణిస్తారని అధికారులు వివరించారు. ఇలాంటి వ్యర్థాలను సాధారణ చెత్తతో కలిపి పారవేయడం వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల వద్ద ప్రత్యేక సాధారణ చెత్తతో పాటు ఈ-వేస్ట్‌ను వేయకుండా, జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన సేకరణ పాయింట్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, కాలనీ సంక్షేమ సంఘాలు, వ్యాపార సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు ఈ-వేస్ట్ స్పెషల్ డ్రైవ్‌కు తమ మద్దతును ప్రకటించారు. అల్వాల్‌ను శుభ్రమైన, హరిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు జిహెచ్ఎంసి చేపడుతున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ-వేస్ట్ స్పెషల్ డ్రైవ్ విజయవంతమైతే, అల్వాల్ సర్కిల్ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన దోహదం లభించడమే కాకుండా, ప్రజల్లో పర్యావరణ బాధ్యతాభావం మరింత పెరుగుతుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

# సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రశ్మీ పెరుమాళ్ , ఐపిఎస్





**సిద్దిపేట జిల్లా,జనవరి 9, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ ఎస్. రశ్మీ పెరుమాళ్, ఐపిఎస్ ముందుగా పోలీస్ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ ఏసీపి సదానందం, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, పోలీస్ అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది ,అధికారులు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్,ని కలసి మొక్కలను అందజేశారు. కమిషనర్ కార్యాలయంలో ఉన్న అన్ని విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి , ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. అందరూ కలిసి టీం వర్క్ చేయాలి. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల, దుమ్ముగూడెం మండలాలలో 79 మందికి ఉచిత దుప్పట్లు చీరల పంపిణీ




**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 09. ( మన వార్త ప్రతినిధి ).** దుమ్ముగూడెం మండలాల్లో 79 మంది వితంతువులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ (జీఎస్ఎస్) ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. చర్ల ఏరియా నాయకులు పాస్టర్ పున్నం సొలొమోన్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమము జరిగినది. చర్ల మండలం కుర్నపల్లి తదితర గ్రామాల్లో గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్యామల తిరుపతిరావు చేతుల మీదుగా 45 మందికి, అదేవిధంగా దుమ్ముగూడెం మండలం చేరుపల్లి, తూరుబాక తదితర గ్రామాల్లో సర్పంచ్ కొరస దుర్గ, ఉపసర్పంచ్ రేసు కుమారి, సర్పంచ్ శైలజ గారి చేతుల మీదుగా 34 మందికి దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల ఏరియా నాయకులు పున్నం సొలొమోన్, సంఘ కాపరి జి. జాన్ విక్టర్, పి. రత్నకుమారి, సాధన పల్లి, వేణి కుమారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులకు 'మన వార్త' 2026 నూతన సంవత్సర క్యాలెండర్ అందజేత



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 9 మన వార్త:** అల్వాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు కి అల్వాల్ మన వార్త ప్రతినిధి అంతోని 'మన వార్త' 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజాసమస్యలను పత్రిక ద్వారా ఎప్పటికప్పుడు చేరవేసే విధంగా మన వార్త చేస్తున్న సేవలను వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి అధికారులు చేపడుతున్న చర్యలను ప్రజలకు తెలియజేయడంలో మీడియా పాత్ర కీలకమని అంతోని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు మన వార్త బృందానికి అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు ఉపయోగపడే సమాచారం నిరంతరం అందిస్తూ పత్రిక సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నదని ప్రశంసించారు. జిహెచ్ఎంసి చేపడుతున్న పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య చర్యలు, ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న కార్యక్రమాలపై చర్చ జరిగింది. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిహెచ్ఎంసి కట్టుబడి ఉందని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మీడియా పాలన వ్యవస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు పారదర్శకమైన సమాచారాన్ని చేరవేయడంలో ఇది దోహదపడుతుందని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

# జొన్నబండలో పార్కును కాపాడిన హైడ్రా–1444 గజాల పార్కు స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 9 మన వార్త:** ఓల్డ్ ఆల్వాల్ పరిధిలోని జొన్నబండ ఎంహెచ్ఆర్ కాలనీలో ప్రజలకు ప్రాణవాయువులాంటి పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు కాపాడారు. 1444.40 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. లేఔట్ ప్రకారం సర్వే నంబర్లు 575,576 577, 578, 598 మరియు 580 లలో మొత్తం 1444.40 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే ఇటీవల కొంతమంది అక్రమంగా ఈ పార్కు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు హైడ్రా ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు, సంబంధిత అధికారులతో కలిసి హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. పలు రికార్డులు, లేఔట్ పథకాలను పరిశీలించిన అనంతరం ఆ స్థలం పార్కుకే చెందినదిగా నిర్ధారించింది. దీంతో గురువారం హైడ్రా అధికారులు పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, అక్రమ ఆక్రమణలకు చెక్ పెట్టారు. ఈ చర్యతో స్థానిక కాలనీవాసుల్లో ఆనందం వ్యక్తమైంది. ప్రజలకు ఆక్సిజన్ అందించే ఈ పార్కును కాపాడినందుకు హైడ్రా అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్కు స్థలంలో చెత్త వేయకుండా, వెంటనే పార్కుగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీని కోరతామని వారు తెలిపారు. పార్కు అభివృద్ధి అయితే పిల్లలు, వృద్ధులు, మహిళలు సేదతీరేందుకు ఉపయోగపడటమే కాకుండా, ప్రాంతంలో పర్యావరణ సమతుల్యత కూడా మెరుగుపడుతుందని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అల్వాల్‌లో రేషన్ షాపుపై కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 9 మన వార్త:** ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతను నిర్ధారించడమే లక్ష్యంగా అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సాజిద్‌తో పాటు ఇతరులతో కలిసి అల్వాల్‌లోని ఒక రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా రేషన్ షాపులోని స్టాక్ రిజిస్టర్లు, బరువు కొలిచే విధానం, నిత్యావసర సరుకుల నాణ్యత, లబ్ధిదారుల రికార్డులను కార్పొరేటర్ సవివరంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకుల పంపిణీ జరుగుతోందో లేదో పరిశీలిస్తూ, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సిబ్బందిని ఆదేశించారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి రేషన్ షాపుకు వచ్చిన లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరుకుల పంపిణీలో బరువు తగ్గించడం, ఆలస్యం, నాణ్యత లోపాలు వంటి అంశాలపై ఫిర్యాదులు ఉంటే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం ఖచ్చితమైన తూకం పాటించాలని, రేషన్ షాపును పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి రేషన్ కార్డు దారుడికి ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించాలని షాపు సిబ్బందికి కార్పొరేటర్ సూచించారు. తనిఖీ సమయంలో గుర్తించిన చిన్నచిన్న లోపాలపై హెచ్చరికలు జారీ చేసి, తక్షణమే సరిచేసేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలకు చోటు లేదని, పేదలు, మధ్యతరగతి ప్రజలకు నిత్యావసరాలు సక్రమంగా అందాలన్నదే తమ లక్ష్యమని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాజిద్‌తో పాటు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ వల్ల రేషన్ షాపుల పనితీరులో మరింత బాధ్యత, పారదర్శకత పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో సంక్రాంతి సందడి ముందే



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 9: (మన వార్త ప్రతినిధి ).** సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీసరస్వతి విద్యానికేతన్‌లో పాత సాంప్రదాయాలను పిల్లలకు వివరిస్తూ వైభవంగా పండుగ వాతావరణాన్ని రూపొందించారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి పంట కోత తర్వాత వస్తుందని, చెడును వదిలి మంచిని ఆహ్వానించేందుకు భోగి, మకర సంక్రాంతి, కనుమ అనే నాలుగు రోజులు జరుపుకుంటారని, భోగి మంటలు, ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, పతంగాలు, పిండివంటలు, కోడిపందాలతో ఇల్లు ఊరులు కళకళలాడతాయని వివరించారు. సంక్రాంతి అభివృద్ధికి సూచన అయినా, కొత్త పంటలు, ధాన్యాలు, పిండివంటలతో ఇల్లు సమృద్ధిగా మారతాయని, రైతులకు, పశుపక్షులకు కృతజ్ఞతలు చెప్పాలని సంస్థ డైరెక్టర్ లిఖిత విద్యార్థులకు తెలిపారు. అంతేకాకుండా, పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని అద్భుతంగా రూపొందించిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. సంస్థకు వారి సహకారం ఎంతో ఆనందకరమని అన్నారు. ఈ కార్యక్రమం టీచర్ రాజేశ్వరి గారి ఆధ్వర్యంలో మిగిలిన సిబ్బంది సహకారంతో అద్భుతంగా జరిగింది. విద్యార్థులు ఉత్సాహంతో భోగి మంటల చుట్టూ చేరి ఆడుకుని, పాడుకుని, ముగ్గులు, గాలిపటాల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి టీచర్ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, భోగి రోజు ఉదయాన్నే నలుగుపిండితో తైలభ్యాంగా స్నానం చేయాలని, చెడును వదిలి మంచి వైపు ఆలోచించాలని సూచించారు. భోగి మంటల్లో పాత సామాను దహించినట్టు మనసులోని చెడును కాల్చివేయాలని వివరించారు. చంద్రకళ టీచర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమని, భోగి పళ్ళు పోసి పిల్లలకు ఆశీర్వాదం చేస్తారని, రైతులు ధాన్య రాశులతో సంతోషంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. పాఠశాల ఆవరణలో పాలు పొంగించి, క్షీరాన్నం వండి పండుగను వేడుకగా నిర్వహించారు. గొమ్ముగూడెం విద్యార్థి మనివరుణ్ హరిదాసు వేషధారిగా అందరినీ ఆకట్టుకున్నాడు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అలరించిన రంగవల్లుల పోటీ

**-కళకళలాడిన కళాశాల-డిగ్రీ కళాశాల విద్యార్థుల సృజనాత్మకత...**

**భద్రాచలం, జనవరి 9: (మన వార్త ప్రతినిధి ).** డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హవీలా



సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కళాశాల పరిసరాలు శుభ్రంగా చేసి అందమైన రంగవల్లులు వేయటం వల్ల సిరి సంపదలతో పాటు ఇంటిలిపాది ఆయురారోగ్య ఐశ్వర్యాలు పొంది పదికాలాలపాటు జీవిస్తారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హవీలా తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ఈ పోటీలు కళాశాల ప్రాంగణాన్ని వివిధ రకాల రంగవల్లులతో కళకళలాడేలా మార్చాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, రంగవల్లులు వేయటం సాంప్రదాయాన్ని కాపాడుతూ సృజనాత్మకతను పెంపొందిస్తుందని, రంగుల కలయికలు కొన్ని భావాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కపిల భారతి, రాగసుమ, శ్రీలత, సుధాకర్, డాక్టర్ సమీరా తదితర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం అండ

**-గాగిల్లాపూర్ లో చీరల పంపిణీ చేసిన సర్పంచ్ జానకి**

**బెజ్జంకి,జనవరి 9(మనవార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో



ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ జానకి-రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం పెద్దపీట వేస్తు, మహిళ సాధికారిక అభివృద్ధి కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, తడకపల్లి పవన్, చింతలపల్లి లత, కొమిరి శ్రీనివాస్,కళ్ళేపల్లి లక్ష్మి, వాసవి, మహేష్, బాలయ్య,శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువజన సమితి మండల అధ్యక్షునిగా కొంకటి అంజి



**శంకరపట్నం:జనవరి09(మనవార్త ప్రతినిధి)** తెలంగాణ యువజన సమితి శంకరపట్నం మండల అధ్యక్షునిగా మొలంగూర్ గ్రామానికి చెందిన కొంకటి అంజిని నియామకం చేసినట్లు తెలంగాణ జన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరే గణేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంజి గత కొంతకాలంగా యువజన సమితి పార్టీలో చురుకుగా పాల్గొనడం వలన ఈ నియామకం చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ,, తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు,జిల్లా అధ్యక్షులు మోరె గణేష్,మండల అధ్యక్షుడు నెలవేని రమేష్,ఎమ్మెల్సీ కోదండరాంకు తెలంగాణ జన సమితి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

# రంగవల్లులతో అలరించిన విద్యార్థినిలు



**మధిర, జనవరి9(మనవార్త):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యూ పి ఎస్ ఖమ్మం పాడులో ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినిలునినిమధిర : సంక్రాంతి పండగ సందర్భంగా రేపట్నుంచి ప్రభుత్వ పాఠశాలలకు సెలవు దినాలు కావటంతో ఈరోజు పాఠశాలలో 1 నుండి 7వ తరగతి విద్యార్థినిలుకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లునిమధిర మండలం యూ పి ఎస్ ఖమ్మంపాడు ప్రధానోపాధ్యాయులు ఆర్ వి సత్యనారాయణ పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో విద్యార్థినులందరు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతిని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.రామచంద్రారెడ్డి ఎస్ కె మదార్ ఆర్.బ్రహ్మారెడ్డి వి. లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నదానం



**మధిర, జనవరి9(మనవార్త):** మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం లో భాగంగా నిఈరోజు దేవదానంలో అతను సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు,దాచేపల్లి ముత్యాలు, చెడే రామకోటేశ్వరరావు,నేరెళ్ల శ్రీనివాసరావు,దాచేపల్లి రాము,మహంకాళి వెంకట శ్రీనివాసరావు, భవిరిశెట్టి సాంబశివరావు,వేముల నవీన్ కుమార్, కొల్లాశ్రీనివాసరావు,కొత్తమాసు రామారావు,సముద్రాల పాపారావు,డోకుపర్తి జగన్మోహిని,గార్లపాటి సత్యనారాయణ,పల్లపోతు లీలావతి,పల్లపోతు గోపాలకృష్ణమూర్తి,జల్లా రాధాకృష్ణమూర్తి,నంబూరు మురళి,వెచ్చరామకృష్ణ, జంగాల మురళి,చల్లా సుధాకర్ తదితరులుపాల్గొన్నారు.

# లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..




**- కేశవపట్నం ఎస్సై: శేఖర్ రెడ్డి...**

**శంకరపట్నం:జనవరి09(మనవార్త ప్రతినిధి)** రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా కేశవపట్నం పోలీస్ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళా నిర్వహించబడుతోందని,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపారు. బ్రోకర్ అవసరం లేకుండా కేవలం లైసెన్స్ ఫీజు మాత్రమే చెల్లించి డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చని తెలిపారు. లైసెన్స్ లేని వారు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లైసెన్స్ కోసం టెన్త్ మెమో లేదా పాన్ కార్డు,ఆధార్ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకొని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.

# డాక్టర్ నర్ల సురేష్‌కు 'మన వార్త' నూతన సంవత్సర క్యాలెండర్ అందజేత



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 9 మన వార్త:** సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు, ప్రముఖ సేవాభావంతో ప్రజలకు సేవలందిస్తూ డాక్టర్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ కి మన వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను అల్వాల్ మన వార్త రిపోర్టర్ అంతోని మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవ, ఆరోగ్య పరిరక్షణ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్న ఆయన కృషిని అంతోని అభినందించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సానుకూల మార్పుకు దోహదపడేలా మన వార్త చేస్తున్న సేవలను ఆయన వివరించారు. డాక్టర్ నర్ల సురేష్ మన వార్త బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పత్రిక సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నదని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవ, ఆరోగ్య కార్యక్రమాలకు మరింత విస్తృతంగా సేవలందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సులోచన, సరిత, రమేష్, డప్పు రాజు, వంశీ, శారద, నర్సమ్మ, ఉష పాల్గొని డాక్టర్ నర్ల సురేష్ ని అభినందించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు నాయకులు, సేవా రంగంలో డాక్టర్ నర్ల సురేష్ గారు చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు మీడియా మద్దతు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

# అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులకు కరపత్రాలు అందజేసిన డాక్టర్ నర్ల సురేష్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 9 మన వార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలకు సంబంధించిన కరపత్రాలను సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ నర్ల సురేష్ అల్వాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు కి మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, మహిళలలో సాంస్కృతిక చైతన్యం పెంపొందించడం, సంప్రదాయ పండుగలను సామూహికంగా ఉత్సాహంగా జరుపుకోవడమే ఈ ముగ్గుల పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి మహిళ పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఈ పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహ బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. నిడిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, మహిళల సృజనాత్మకతకు వేదికగా నిలిచే ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు సమాజానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే కార్యక్రమాలకు జిహెచ్ఎంసి నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విజేతలకు 5,001 ప్రథమ బహుమతి,3,001 ద్వితీయ బహుమతి, 2,001 తృతీయ బహుమతి చెక్కుల రూపంలో అందజేయనున్నట్లు డాక్టర్ నర్ల సురేష్ వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సులోచన, సరిత, రమేష్, డప్పు రాజు, వంశీ, శారద, నర్సమ్మ, ఉష పాల్గొన్నారు.


# ఈనెల 11న ముష్టికుంటలో జరిగే ధార్మిక సభను జయప్రదం చేయండి

**-మనిషి నూతన జీవితానికి ధార్మిక సభ వేదిక...**

**-తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్...**

**-ముష్టికుంటలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ సందర్భంగా ధార్మిక సభ ...**

**మధిర, జనవరి 9(మనవార్త):** ఈనెల 11న బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ సందర్భంగా జరిగే ధార్మిక సభను మధిర నియోజకవర్గ ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ కోరారు. ధార్మిక సభ ఆహ్వాన సంఘ సమావేశం శుక్రవారం మధిర జామియా మసీదులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముష్టికుంట వేదికగా జరిగే ముస్లిం ధార్మిక సభలో ఆధ్యాత్మిక గురువులు పాల్గొని ప్రసంగిస్తారని,ఈ సభలో నిఖురాన్,ప్రవక్త ముహమ్మద్ బోధనలను ఎలా అనుసరించాలి,శాంతి, సౌభ్రాతృత్వం,నీతివంతమైన జీవితం గడిపేలా ప్రసంగం ఉంటుందని,మనిషి నూతన జీవితానికి ఈ సభ ఒక వేదిక కాబోతుందన్నారు. ధార్మిక సభకు మహారాష్ట్రకు చెందిన గురువులు హజరత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్, ఆంధ్ర ప్రదేశ్ చెందిన మరో గురువులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్ నద్వి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్,ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ కరీం,మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా,మధిర టౌన్ కమిటీ అధ్యక్షులు జనాబ్ సయ్యద్ రషీద్, గౌరవ సలహాదారు జనాబ్ వాలే బాజీ, పెద్దలు జనాబ్ షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



# చేగుంట మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం



**చేగుంట జనవరి 9ని(మన వార్త ప్రతినిధి)** చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తాడెం వెంగాల్ రావు తన పాలక వర్గ డైరెక్టర్ లతో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. చేగుంట మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం రాజకీయ, రైతు వర్గాల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై, నూతన చైర్మన్ పాలక వర్గ డైరెక్టర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు న్యాయమైన ధరలు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ తాడెం వెంగాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని మిత్రులు బంధువులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం నడిమి తండా సర్పంచ్ రాములతో పాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు, డైరెక్టర్లు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు...



**చేగుంట జనవరి 9ని( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రం లో ముందస్తుగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి పండుగను విద్యార్థులు ఉత్సాహంగా సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా జరుపుకున్నారు. బోగి మంటలు వేసి సంక్రాంతి పండుగలకు సంబంధించిన కార్యక్రమాలతో పాఠశాలలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పల్లె సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బోగి మంటలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. చిన్నారులు పండుగ పాటలు పాడుతూ నృత్యాలతో అందరిని అలరించారు. చేగుంటలోని గీత హై స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో పతంగులు ఎగిరేసి సందడి చేశారు. ఆకాశంలో రంగురంగుల పతంగులు ఎగురుతూ కనిపించడం పండుగ ఆనందాన్ని రెట్టింపు చేసింది. పతంగుల పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గీత స్కూల్ ప్రిన్సిపాల్ కల్పనా ,కరెస్పాండంట్ శరణ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునే గొప్ప పండుగ అని విద్యార్థులు పల్లె జీవన విలువలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యత పెరుగుతాయని పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాఠశాలలు పండుగ కళను సంతరించుకున్నాయి.

## కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే 1.708 మంది అనుమానితులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 (మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో 1,708 మంది కుష్టు అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి 1 వ తేది నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు కుష్టు అనుమానితులను పరీక్షించి నిర్ధారణ చేయడం జరుగుతుంది , ఇందులో ఇప్పటివరకు 1,013 మందిని పరీక్షించి 22 మందిని కుష్టు వ్యాది గ్రస్తులు గా నిర్ధారించి మందులు యివ్వడం జరిగింది. వచ్చినటువంటి అనుమానిత కేసులలో కొమరారం, గుండాల , రొంపేడు చంద్రుగొండ, ఏర్ర గుంట ఆరోగ్య కేంద్రాల పరిదిలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .తుకారాం



రాథోడ్ తెలిపారు. గత నెల చివరి వరకు జిల్లాలో కుష్టు వ్యాధి మందులు వాడే వారి సంఖ్య 52 మంది , యిందులో 45 ఎంబీ కేసులు గా 7 పిబి వ్యాధిగ్రస్తులు గా మందులు వాడుతున్నారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలో 37 మంది , భద్రాచలం డివిజన్ పరిధిలో 15 మంది వ్యాధికి చికిత్స నిమిత్తం మందులు వాడుతున్నారు, మరియు డీఎం & హెచ్ఓ మాట్లాడుతూ మిగిలిన అనుమానిత వ్యక్తులను త్వరలో నిర్ధారించి మందులు అందజేస్తామని తెలియచేసారు. సమసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి, తిమ్మిరిగా, గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి, అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును. అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి ,వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

## గోదావరి జలాలు ఆధునిక సాగుతో భద్రాద్రి జిల్లా వ్యవసాయంలో అగ్రగామి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...**

**-రాష్ట్ర ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి...**

**-అశ్వరావుపేటలో రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం అభివృద్ధి కార్యక్రమాలకు ఘన శ్రీకారం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 (మన వార్తా ప్రతినిధి )** రైతుసంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి లు స్పష్టం చేశారు.స్థానిక అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం, వ్యవసాయ



శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఫుడ్ స్టాల్ను మంత్రులు సందర్శించారు. అనంతరం నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళన సభ (రైతు మేళ)లో పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షత వహించగా,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుజారె ఆదినారాయణ వ్యాఖ్యలు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూని"రైతుసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. రైతుల ఆదాయం పెరిగేలా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలను రైతులకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులు నేరుగా విని, వారి సూచనలపై స్పందిస్తూ ప్రభుత్వ పథకాలపై స్పష్టత కల్పించారు. ఈ రైతు మేళా రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

## వాణీనికేతన్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు..




**ఇల్లంతకుంట జనవరి 09 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి.పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ముగ్గులు వేశారు.పర్యావరణాన్ని వరిరక్షించాలంటూ. సాంస్కృతి సాంప్రదాయాలను చాటే విధంగా అందమైన డిజైన్లు వేయడం జరిగింది.చిన్నారులకు భోగి పండ్లు పోసి,భోగి మంటలు వేశారు,ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నిక్షిప్తమైన సృజనాత్మకతను వెలికి తీయాలనే లక్ష్యంతో,సాంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాల వారికి అందించాలని లక్ష్యంలో భాగంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అందమైన ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట్ల శ్రీనిధి,ఉపాధ్యాయులు [illegible] లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూలీలు ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**-వెల్జీపురంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఉపసర్పంచ్ శ్రావణి నరేష్ రెడ్డి..**

**ఇల్లంతకుంట,జనవరి 09 (మన వార్త ప్రతినిధి):** గ్రామంలోనే కూలీ పనులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని వెల్జీపురం ఉపసర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఇల్లంతకుంట మండలంలోని వెల్జీపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా పనులు కొనసాగుతున్న ప్రదేశంలో కూలీలకు అవసరమైన



తాగునీరు,నీడ వంటి అన్ని విధాల వసతులు కల్పించేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు ఉపాధి లభించడంతో పాటు గ్రామ అభివృద్ధికి కూడా దోహదం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,ఒకటవ వార్డు సభ్యురాలు గొల్లకోమటి మల్లవ్వ శంకర్ యాదవ్,పదవ వార్డు సభ్యుడు బొల్లారం ప్రసన్న కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ గుండ జయశ్రీ,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఈ వారం నుంచి ప్రతి ఆదివారం గోదావరి నది హారతి: కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐ.ఏ.ఎస్.



ప్రజల సూచనల మేరకు గోదావరి నది హారతి ఈ వారం నుంచి ప్రతి ఆదివారం భద్రాచలం ఏరు ది రివర్ ఫెస్టివల్లో భాగంగా 11న ప్రారంభం. ఏరు ది రివర్ ఫెస్టివల్లో భాగంగా భద్రాచలంలో గోదావరి నది హారతి కార్యక్రమం ప్రారంభమై కొనసాగుతోంది. ప్రజలు, భక్తులు, పండితుల నుంచి వచ్చిన సూచనలు, విన్నపాలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని, గత వారం ముందుగానే ప్రకటించినట్లుగా ఈ వారం నుంచి ప్రతి ఆదివారం నది హారతి నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ.ఏ.ఎస్. తెలిపారు. గత రెండు శనివారాల్లో భద్రాచలం గోదావరి ఘాట్ వద్ద నిర్వహించిన కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సౌకర్యం, స్థానిక సంప్రదాయాల పరిరక్షణ, కార్యక్రమానికి విస్తృత భాగస్వామ్యం కల్పించేందుకు ఇకపై ప్రతి ఆదివారం నది హారతి నిర్వహిస్తామని చెప్పారు. గోదావరి నది ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, నది సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం పెంచడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని గోదావరి నది సంరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

## మండల సమస్యల పరిష్కారానికి రిలే నిరాహార దీక్ష....



**-రెండవ రోజుకు చేరిన ఇల్లంతకుంట ఆందోళన...**

**ఇల్లంతకుంట,జనవరి 09 (మన వార్త ప్రతినిధి):** మండల సమస్యల పరిష్కారానికై ఇల్లంతకుంట మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండోవ రోజు కొనసాగింది.ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు, ఎంఆర్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ,2014 సంవత్సరంలో ఇల్లంతకుంట మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనే డిమాండ్తో చేపట్టిన నిరాహార దీక్ష సమయంలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల సమస్యలపై స్పందించారని గుర్తు చేశారు.అయితే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ మండల సమస్యలను పట్టించుకోకుండా విస్మరించడం సరైంది కాదన్నారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఇల్లంతకుంట మండల రోడ్డు సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, క్రీడాకారుల కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం వరకు ఎన్ని రోజులైనా నిరాహార దీక్షను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,బీఎస్పీ జిల్లా నాయకులు ఏనుగుల లింగన్న,సీపీఎం జిల్లా నాయకులు గరిగె రవి,బీఆర్ఎస్ నాయకులు చదువాల పర్శరాములు,అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు సావనపెల్లి రాములు,మంద ఆంజనేయులు,ఆయా గ్రామాల నాయకులు గరిగె శ్రీనివాస్ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్



**హెడ జనవరి 09 (మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామ శివారులో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ భవన నిర్మాణ పనులు షిఫ్ట్ ల వారిగా వేగవంతం చేయాలని, సూచించారు.పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం తో పాటు హాస్టల్ భవనాలు కూడా సమాంతరంగా పనులు జరిగేలా చూడాలని,అలాగే పాఠశాల భవనాల చుట్టూ ప్రహరీ, రోడ్డు నిర్మాణాలు చేయాలని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ 30 ఎకరాల్లో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతుంది.పాఠశాల నిర్మాణ పనులు డైలీ వారిగా జరిగిన పనులపై జిల్లా కలెక్టర్ హైమావతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## అన్నకు రాష్ట్రస్థాయి చెల్లెకు జిల్లాస్థాయి..

### మొలంగూర్ విద్యార్థుల ప్రతిభ

**శంకరపట్నం:జనవరి09(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఒకే కుటుంబానికి చెందిన అన్నా చెల్లెలు ఇద్దరూ ఒకే రోజు ప్రశంస పత్రాలు అందుకున్నారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన ముత్తునూరి చరితేష్ 9వ తరగతి,అతని చెల్లె మహర్షిత 7వ తరగతి చదువుతున్నారు.చరితేష్ రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు కామారెడ్డిలో జరుగుతున్న పోటీల్లో అధికారులచే ప్రశంసా పత్రం అందుకోగా మాహర్షిత ఇంగ్లీష్ ఒలంపియాడ్ యందు జూనియర్స్ స్థాయిలో జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా అధికారులు ప్రశంస పత్రాలు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ తెలిపారు.ఈ



సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించగా గ్రామ సర్పంచ్ పూదరి రాజు ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజను ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు దేశ్ ముఖ్,బాబు మరియు ఉపాధ్యాయ బృందంను ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తగూడెంనియోజకవర్గంలో సంక్షేమసంబురం-రూ.22.20కోట్ల సంక్షేమ పథకాల చెక్కులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం.పేదవర్గాలకు మునుపెన్నడూ లేనివిధంగా పెద్దమొత్తంలో సంక్షేమ పథకా డబ్బులు మంజూరు కావడంతో కొత్తగూడెం నియోజకవరంలో సంక్షేమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్దిదారులకు మంజూరైన రూ.2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్బులు జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు, ప్రజాసంక్షేమ పథకాలకు సమప్రాధాన్యతనిస్తుంన్నామని, పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షేమపథకాలు, అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికాభిరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలుచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసానిస్తుండగా, ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తినమ్మకాన్ని కలిగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ కలెక్టర్ పానెం కృష్ణ, తహసీల్దార్లు వనం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, సర్పంచులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించిన పాలకవర్గ సభ్యులు...



**చిన్న శంకరంపేట జనవరి 9 ( మన వార్త ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు చిన్న శంకరశీపేట మండలం రుద్రారం గ్రామంలోని పంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ ఆకుల సంతోష నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వీధులు శుభ్రం చేయడం జరిగిందని ఈ ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు ఈనెల 8వ తేదీ నుండి 13వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, గ్రామంలోని మురికి కాలువలు క్లీన్ చేయడం రోడ్ల పక్కన ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం మంచినీటి సరఫరా లీకేజీలు తొలగించడం, వాటర్ ట్యాంక్ లు క్లీన్ చేయడం వీధి దీపాలు ఏర్పాటు చేయడం దోమల మందు పిచికారి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రుద్రారం గ్రామాన్ని చెత్తరహిత ప్లాస్టిక్ రహిత పారిశుద్ధ గ్రామంగా క్లీన్ అండ్ గ్రీన్ గా తయారు చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు సహకరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమానికి సహకరించిన పాలకవర్గ సభ్యులకు పంచాయతీ కార్యదర్శికి పంచాయతీ అధికారులకు యువజన సంఘాల సభ్యులకు మహిళా సంఘాల సభ్యులకు గ్రామ ప్రజలకు సర్పంచ్ సంతోష నవీన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు,

# క్రీడలతో నూతన ఉత్తేజం:కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**కల్వకుర్తి. జనవరి 9.మన వార్తా ప్రతినిధి.** కడ్తాల్ మండల కేంద్రంలోని సలార్పూర్ గ్రామం అదేవిధంగా రేఖ్య తండా లో స్థానిక సర్పంచులు ప్రియా రమేష్ నాయక్ లక్ష్మీబాయి శ్రీధర్ నాయక్ తో



కలిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్.క్రీడాకారులతో పరిచయం చేసుకొని టాస్ వేయడంజరిగింది.క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సరదాగా బ్యాటింగ్ చేసిన కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్.ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయనితద్వారాయువతఆరోగ్యంగాఉండగలుగుతారనియువతక్రీడలపైదృష్టిసరించాలన్నారు.యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇటువంటి టోర్నమెంట్ ఎంతోదోహదపడతాయని క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందనిఆయనఅన్నారు.క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరుతీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్ దేవ్ నాయక్ మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ వార్డు సభ్యులు జైపాల్ మల్లేష్.రమేష్.శ్రీశైలం.హనుమంతు.కోటియా.కృష్ణ.సంతోష్.అంజద్. తస్లీమ్. దాస్య.అనిల్. గోపాల్. సిలారి రాజు. శీను. వినోద్. రవికుమార్. అనిల్. మల్లేష్. క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 6 మందికి 60,500/- రూపాయల జరిమానా



**-వితౌట్ డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడిపిన 04 ఆరుగురికి, 20,000/- వేల రూపాయల జరిమానా...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 9, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి ₹60,500/- రూపాయల జరిమాన విధించారు.నిడ్రైవింగ్ లైసెన్లేని నలుగురికి 20వేల జరిమానా విధించారు.నిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలి



**-వినతిపత్రం అందజేసిన...**

**-కరీంనగర్ జిల్లా పోరాటసమితి నాయకులు...**

**బెజ్జంకి,జనవరి 9(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలోకీ బెజ్జంకి మండలాన్ని చేర్చాలని కరీంనగర్ జిల్లా పోరాట సమితి నాయకులు మానాల రవీ, దొనే వెంకటేశ్వర్ రావు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కీ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వములో ప్రభుత్వ పెద్దలు తమ స్వార్థ రాజకీయాల కోసం విడదీసారని, ప్రజల ప్రజాభిప్రాయం సేకరణ లేకుండానే సిద్దిపేట జిల్లాలో కలపారని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ




**శంకరపట్నం:జనవరి09(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో శుక్రవారం సభ నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.ప్రతినెల బరువులు చూపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,పల్లె దవాఖాన డాక్టర్ మనోచిత్ర, పంచాయతీ కార్యదర్శి అజయ్,మరియు వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న జె బీ ఐ టీ కళాశాల..




**-ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు దేవరాల రాకేష్....**

**మొయినాబాద్ జనవరి 09: మన వార్త ప్రతినిధి.** ప్రభుత్వ జేబీఆర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల జేబీఈఆర్సి మరియు జేబీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(జేబీఐటీ),మొయినాబాద్, రంగా రెడ్డి జిల్లా యాజమాన్యం విద్యార్థుల నుంచి ప్రభుత్వ ఉత్తర్వులు, జేఎన్టీయూహెచ్ మార్గదర్శకాలు మరియు నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఆదేశాలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ నిర్ణీత ఫీజులకు మించి అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తుండటం అత్యంత ఖండనీయం మరియు తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్ని దేవరల రాకేష్ అన్నారు. సందర్భంగా దేవరల రాకేష్ మాట్లుడుతూ తెలంగాణ ప్రభుత్వ జిఓ నెంబర్ 37 తేదీ: 18-10-2022 ప్రకారం మరియు జేఎన్టీయూహెచ్ జారీ చేసిన స్పష్టమైన సూచనల మేరకు, ఏ అనుబంధ కళాశాల కూడా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు నిర్మాణానికి మించి అదనపు ఫీజులు వసూలు చేయడానికి అనుమతి లేదు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకొని బ్లాక్లిస్ట్ చేయాలని జేఎన్టీయూహెచ్ స్పష్టంగా హెచ్చరించింది.అయినప్పటికీ, కళాశాల యాజమాన్యం విద్యార్థులు పరీక్షలు రాయలేరనే భయంతో, సర్టిఫికెట్లు ఇవ్వమని బెదిరిస్తూ, అక్రమంగా డబ్బులు వసూలు చేస్తోందని విద్యార్థులు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా, విద్యార్థుల మౌలిక హక్కులను కాలరాస్తున్న చర్యగా పరిగణించాల్సి ఉంటుంది.విద్య వ్యాపారం కాదు. విద్యార్థులు డబ్బులు దోచుకునే సాధనాలు కారు. ఇలాంటి అక్రమ చర్యల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థుల భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటోంది. ఈ పరిస్థితిని విశ్వవిద్యాలయం నిర్లక్ష్యం చేయరాదు.కావున, జేఎన్టీయూహెచ్ అధికారులు వెంటనే జేబీఆర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలపై సమగ్ర విచారణ జరిపి, అధిక ఫీజులు వసూలు చేసినట్టు నిర్ధారణ అయిన పక్షంలో తక్షణమే కళాశాలను బ్లాక్లిస్ట్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అలాగే విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని పూర్తి స్థాయిలో తిరిగి చెల్లించాలని ఆదేశించాలి.విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్ఎస్యూఐ ఎప్పుడూ ముందుంటుంది. అవసరమైతే ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు దేవరాల రాకేష్ హెచ్చరించారు..

# రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించిన పోలీసులు...



**చిన్న శంకరంపేట జనవరి 9 ( మన వార్త ప్రతినిధి)** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పై స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ అవగాహన కల్పించారు, అనంతరం రోడ్డుపై జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని మద్యం సేవించి వాహనాలు నడపమని యువకుల చేత ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం జరుగుతుందని ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఇతర వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్టు తప్పకుండా ధరించాలని తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తిపై ఆధారపడి ఉన్న కుటుంబం రోడ్డు పాలవుతుందని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని, తమ కుటుంబాన్ని రోడ్డుపాలు కాకుండా చూసుకునే బాధ్యత వాహనాలు నడిపే వారిపై ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఎస్సై నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తలకు పార్టీ టికెట్లు ఇవ్వాలి



**-టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె...**

**మంచిర్యాల, జనవరి 09 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలో సంవత్సరాలుగా ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న సామాజిక కార్యకర్తలకు రాజకీయ పార్టీల్లో తగిన గుర్తింపు ఇవ్వాలని, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ వేదిక జిల్లా అధ్యక్షుడు గుడిసెల రాజారాం తో కలిసి ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ టికెట్లు సామాజిక కార్యకర్తలకు కేటాయించాలని రాజకీయ పార్టీలను ఆయన కోరారు. ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాలను పంచుకుంటూ, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సామాజిక కార్యకర్తలే నిజమైన నాయకులని, అలాంటి వారిని పక్కన పెట్టి డబ్బు, బలప్రదర్శన, వంశపారంపర్య రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రజాస్వామ్యం బలహీనపడుతోందని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అవగాహన చేసుకుని పరిష్కార మార్గాలు చూపగల సామర్థ్యం సామాజిక కార్యకర్తలకే ఉందని, వారికి ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే పాలన మరింత ప్రజోపయోగంగా మారుతుందని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, బలహీన వర్గాలకు చెందిన సామాజిక కార్యకర్తలకు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీబీఎస్ఎస్ సభ్యులు హుస్సేన్, సమ్మయ్య లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు, కుర్చీలు పంపిణీ...

**-కుమారుడి జ్ఞాపకార్థం పంపిణీ చేసిన టేక్మాల్ శైలజ శేఖర్ రెడ్డి దంపతులు...**

**చిన్న శంకరంపేట జనవరి 9ని ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట్ మండలం ధర్పల్లి గ్రామంలో తమ కుమారుడు



అక్షిత్ రెడ్డి జ్ఞాపకార్థం గ్రామ వార్డు మెంబర్ టేక్మాల్ శైలజ శేఖర్ రెడ్డి దంపతులు స్థానిక పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లు, అంగన్వాడీ చిన్నారులకు కుర్చీలు పంపిణీ చేశారు.నిసుదూర ప్రాంతాల నుంచి కాలినడకన ధర్పల్లి గ్రామానికి చదువుకోవడానికి వస్తున్న ఇద్దరు విద్యార్థినిలకు రెండు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పక్క గ్రామాల నుంచి పాఠశాలకు నడుచుకుంటూ వస్తున్న విద్యార్థులకు సైకిళ్ళు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. నేటి బాలులే రేపటి పౌరులని వారి భవిష్యత్తు మంచిగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థినిల సమస్యను చెప్పిన వెంటనే వెంటనే స్పందించిన శేఖర్ రెడ్డి రెండు సైకిళ్ళు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా శేఖర్ రెడ్డి సేవలు పాఠశాలకు అందించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో కుమారుడు అక్షిత్ రెడ్డి జ్ఞాపకార్థం.. కూతురు హర్షిత రెడ్డి చేతుల మీదుగా చిన్న పిల్లలకు సుమారు 50 కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ మానస మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తడకపల్లి మహేందర్, మాజీ నీటి సంఘం చైర్మన్ లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టైగర్ నరసింహా గౌడ్, పాండు, మాజీ ఎంపీటీసీ ఉప్పరి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ..



**సిద్దిపేట జిల్లా, జనవరి 9, మన వార్త ప్రతినిధి** కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య,నిమంత్రి పొన్నం ప్రభాకర్నిసీఎం కప్ టార్చ్ ర్యాలీ సందర్భంగా విద్యార్థులకు యువకులకు అభినందనలు.నివిద్యార్థులకు చదువుతో పాటు ఆటల పట్ల ఆసక్తి ఉండాలి,గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి , వాళ్లకి శిక్షణ ఇచ్చి వాళ్ల ని ఉన్నత స్థాయికి తీసుకుపోవాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకుంది.నిప్రతిభ కలిగిన మీ అందరికీ మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుంది.ప్రభుత్వం సంకల్పం తీసుకుంటే సరిపోదు.. క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం ఉన్న ఆటలకు అనుగుణంగా మీరు నిశిక్షణ తీసుకోండి.క్రీడాకారులకు ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చింది.. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది.యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ మాత్రమే కాకుండా జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలుతీసుకుంటుంది.ప్రపంచంలో,దేశంలో అనేక క్రీడల్లో అవార్డులు తీసుకొని కీర్తి పొందిన వాళ్లు అంతా గ్రామీణ స్థాయి నుండి వచ్చిన వారే.ఏదైనా ఒక ఆట లో ఆసక్తి ఉన్న దానిని ఎంపిక చేసుకొని శిక్షణ తీసుకోవాలి.ఆటలు ఆడి రాణిస్తే నేరుగా గ్రూప్ 1 డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చింది.. క్రికెట్ ఆడిన సిరాజ్ కి డీఎస్పీ ఉద్యోగం ఇచ్చింది.నిగ్రామీణ, మండల ,జిల్లా ,రాష్ట్ర స్థాయిలో జరిగే సీఎం కప్ టోర్నీలో విద్యార్థులు రాణించాలి.ఆటల్లో పాల్గొనే మీ అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అభినందనలు.నిజిల్లా కలెక్టర్ కి హైమావతి మాట్లాడుతూ.క్రీడలు జీవితంలో భాగం. ఎంతోమంది పిల్లలకు శక్తి సామర్థ్యాలు ఉన్న కూడా క్రీడలలో పాల్గొనే అవకాశాలు అందరికీ రావట్లేదని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మట్టిలో మాణిక్యాలైన గ్రామస్థాయి నుండి మండల, జిల్లా స్థాయి వరకు ప్రతిభావంతులైన వారిని వెలికి తీసేందుకు గ్రామ, మండల, నియోజకవర్గ , జిల్లా, రాష్ట్రస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి క్రీడలలో ప్రోత్సహిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇష్టమైన క్రీడా రంగాలలో ప్రతిభను చూపించి ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.

## చందంపేట క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన ఎస్సై నారాయణ గౌడ్..



**చిన్న శంకరంపేట జనవరి 9 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో చందంపేట క్రికెట్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నారాయణగౌడ్ హాజరై జ్యోతి ప్రజలను చేసి పోటీలను ప్రారంభించారు, మొదటి బహుమతి ట్రోఫీతో పాటు 30 వేల రూపాయల నగదు రెండో బహుమతి ట్రోఫీతో పాటు 20 వేల నగదు అందించనున్నారు, సుమారు పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపిటిసి శివకుమార్ ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఎలాంటి గొడవలకు తావివ్వకుండా స్నేహ సంబంధాలతో క్రీడలలో పాల్గొనాలని వారు తెలిపారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపు గెలుపుకు నాందిగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో ఆడాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ గౌడ్, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి పద్మ, పాలకవర్గ సభ్యులతో పాటు స్వామి రాజ్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే




**కల్వకుర్తి జనవరి 9 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి డివిజన్ యొక్క2026సంవత్సరం.క్యాలెండర్ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణమైనారిటీఉద్యోగుల.ఎల్లప్పుడు అండగా ఉంటానని.ఎలాంటి సమస్యవచ్చినాసమస్యలనుతీర్చడానికి ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది.కల్వకుర్తి.టీ.ఎస్.మీస. క్యాలెండరు ఇనాగరేషన్ చేసినందుకు. ఎమ్మెల్యే కోసిరెడ్డి నారాయణరెడ్డి కి. కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. తో పాటు కల్వకుర్తిఎమ్మార్వో ఇబ్రహీం. రాష్ట్ర సెక్రటరీ తెలంగాణ పొల్యూషన్ బోర్డ్.మెంబర్ బాలాజీ సింగ్. మైనార్టీ ఎంప్లాయిస్. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్. సయ్యద్.ఖాదర్. ఆన్. రెబల్.ప్రెసిడెంట్. ఎం.డి. కరీం.కల్వకుర్తి డివిజన్ ప్రెసిడెంట్.అబ్దుల్. ఖలీల్. కాంగ్రెస్ పార్టీనాయకులు. బృంగి ఆనంద్ కుమార్. రేష్మ బేగం. టి. ఎస్.ఎం.ఎస్.ఏ.యూనియన్.నాయకులు.వైస్ ప్రెసిడెంట్. ఎండి ఫిరోజ్. జనరల్ సెక్రటరీ.దేవి ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్. ఎం.డిబర్కతుల్ల.ఎం.డి.ఖదీర్.అడ్వైజర్ సయ్యద్ కు ఖుర్షీద్ అలీవైస్ ప్రెసిడెంట్.ఎం.డి.అలీ. ఎండి ఫయాజ్.జరీనా బేగం. మైనార్టీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**– ఎస్సై శేఖర్ రెడ్డి...**

శంకరపట్నం మండలం కేశవపట్నం మోడల్ స్కూల్ లో శుక్రవారం ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో




విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పల్లె పట్టణం అనే తేడా లేకుండా విస్తృతంగా పెరుగుతున్నాయని తెలిపారు.విద్యార్థులు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా ఈ విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్,గంజాయి వాడకం కూడా యువతలో పెరుగుతోందని,వీటిని అరికట్టాలంటే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని వివరించారు.గర్ల్ చైల్డ్ సేఫ్టీ కోసం స్నేహిత,షీ టీమ్స్ వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, చట్టాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.అలాగే మొబైల్ ఫోన్లు వినియోగించే విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని,ముఖ్యంగా ఫోన్ పే,గూగుల్ పే వంటి డిజిటల్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించిన ఎస్సై శేఖర్ రెడ్డికి పాఠశాల ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి,శివశంకర్,చిట్ల సతీష్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు టిఎస్ ధ్యేయం



**పెబ్బేరు.జనవరి 09 (మన వార్తప్రతినిధి)** పెబ్బేరు పట్టణంలో స్థానిక ఎం ఆర్ సి భవనం నందు పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక ఎంఈఓ ఎస్ జయరాములు గారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్న రాములు, దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ టి యు టీఎస్ ధ్యేయం అని, ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు టి ఎస్ అని, త్వరలోనే ఉపాధ్యాయులకు మంచి పిఆర్సి ఇప్పించేందుకు కృషి చేస్తుందని, వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపడుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో . పెబ్బేరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ విష్ణువర్ధన్ రావు గారు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి నరసింహ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోకవర్ధన్ రెడ్డి. రాష్ట్ర కార్యదర్శి దయానంద.మహిళా కార్యదర్శి శర్మిష్టా దేవి, క్రియాటివిటీఎస్ పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు బి రవికుమార్ పిఆర్టియు టీఎస్ ప్రాథమిక సభ్యులు ఇంద్ర రావు.నాగిరెడ్డి. భాస్కర్ రెడ్డి. హరికుమార్.రాధా రాణి.సుమిత్ర.భారతి.వరలక్ష్మి. భాగ్యచంద్రిక. శాంతాబాయి. సుమతి.పావని.సంధ్య తదితరులు పాల్గొన్నారు

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన అంశం..



**మెదక్ ఆర్డిఓ రమాదేవి. రామాయంపేట జనవరి 9 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు. నిఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కస్తూరిబా గాంధీ విద్యాలయాలను సంక్రాంతి సెలవుల వారం రోజులలో క్లీన్ అండ్ గ్రీన్ పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, మెరుగైన వసతులు కల్పించడానికి తదితర అంశాలపై పరిశీలించడం జరిగిందని. అన్ని అంశాలను పరిగణనకు తీసుకొని నివేదికలు నిఅందజేయడం జరుగుతుందని. నిముఖ్యంగా కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ స్టోర్ రూమ్, తరగతి గదులు నిపరిశుభ్రంగా ఉందేందుకు పటిష్ట కార్యచరణ చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న వసతులు, ఇంకా మెరుగైన వసతులు వీటిపై ప్రత్యేక అధికారుల ద్వారా ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వివరించారు. నిఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్స్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్నిప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట జిల్లా,జనవరి 9, మన వార్త ప్రతినిధి** హెల్త్ క్యాంప్ లో వివిధ విభాగాలను పరిశీలించి ఎంత మందికి పరీక్షలు చేశారు.. వారికి అవసరమైన చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ




చేశారు,కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి, డీఎంహెచ్ఓ ధనరాజ్, సురభీ మెడికల్ డీన్ రఫీ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు,ఆర్డీవో లు ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు నిమంత్రి పొన్నం ప్రభాకర్,నిహుస్నాబాద్ నియోజకవర్గంలోనీ కోహెడ లో ఆర్వీఎం హాస్పిటల్ , అక్కన్నపేట లో సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ,హుస్నాబాద్ లో సురభి మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ జరుగుతుంది..నిమండలాల వారిగా ఉన్న సబ్ సెంటర్లలో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.పండగ తర్వాత 30 మెడికల్ క్యాంప్ లు జరుగుతాయి.నిప్రభుత్వం పక్షాన 7 మండలాలకు ఏడు మెడికల్ కాలేజీల లు దత్తత తీసుకొని మెడికల్ క్యాంప్ లు చేస్తున్నాయి,మెడికల్ క్యాంప్ లలో పరీక్షలు చేసుకొని అవసరమైన చికిత్స తీసుకోండి.సురభి మెడికల్ కాలేజీ కి ధన్యవాదాలు.. మండలంలోని అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలి.నిఈ నియోజకవర్గం ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు క్యాంపు లు ఏర్పాటు చేస్తున్నాం.నిహుస్నాబాద్ లో 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.. తరువాత పీజీ కాలేజీ వస్తుంది వైద్య పరీక్షలు అన్ని ఇక్కడే జరుగుతాయి.

## మత్స్యకారులు జీవనోపాధినిమెరుగుపరచుకోవాలి


**–సర్పంచ్ శ్రీమతి హేమలత కృష్ణారెడ్డి...**

**పెబ్బేరు.జనవరి 09 (మన వార్తప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తిని పెంచడం.మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడం కోసం మత్స్యశాఖ ఉచిత చేప పిల్లల (ఫింగర్లింగ్స్) పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ కార్యక్రమం ముఖ్యంగా ముదిరాజ్



సమాజానికి చాలా ఉపయోగకరం.సాంప్రదాయంగా మత్స్య వృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తుంది.నిఈ రోజు రంగాపురం గ్రామంలో తెలంగాణ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ముదిరాజ్ సమాజ సభ్యులకు చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి హేమలత కృష్ణ రెడ్డి, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట బాలరాజ్ గ్రామ ఊర చెరువులో చేప పిల్లలను వదలడం జరిగింది దీని ద్వారా స్థానిక మత్స్యకారులకు నేరుగా లాభం చేకూరనుంది.ముదిరాజ్ సమాజం తెలంగాణలో సుమారు 60 లక్షలకు పైగా జనాభా కలిగి ఉంది. సాంప్రదాయంగా చేపల వేట.చెరువుల నిర్వహణ.మత్స్య పెంపకం వీరి ప్రధాన వృత్తులు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం వీరికి నేరుగా ఆదాయ మార్గం అవుతుంది.నిచెరువుల్లో చేపల ఉత్పత్తి పెరుగుతుంది.చేప పిల్లలు వదలడం వల్ల చెరువులో చేపల సంఖ్య పెరిగి. 6-8 నెలల్లో పంటగా మారతాయి.ఇది మత్స్యకారులకు మంచి ఆదాయం తెస్తుంది.నిఉపాధి అవకాశాలుగ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజ్ కుటుంబాలకు చేపల పెంపకం ప్రధాన జీవనోపాధి. ఈ పథకం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.తెలంగాణ మత్స్యశాఖ రూ. 100-150 కోట్లతో లక్షలాది చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. ముదిరాజ్ సమాజం ఈ పథకాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబాల ఆర్థిక బలోపేతం అవుతుంది అన్నారు. ముదిరాజ్ రాష్ట్రవ్యాప్తంగ మత్స్యశాఖ అధికారులు.గ్రామ నాయకులు ఈ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆశిస్తున్నాం. ముదిరాజ్ సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంపన్నులు కావాలని కోరుకుంటున్నాం కార్యక్రమంలో గౌని వేణుగోపాల్ రెడ్డి.మురళి రెడ్డి.వార్డు మెంబర్లు.మిద్దె రాములు.బుచ్చన్న సాగర్.కావలి వీరన్న. కతలుమియా.గొల్లచందు. గొల్ల కృష్ణయ్య.గొల్లమన్యం.గొల్ల రాముడు.బండ మీద భగవంతు.గోవిందు.సత్తన్న గౌడ్.ఆంజనేయులు.కృష్ణ ముదిరాజ్ సంఘం నాయకులు. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో రహదారి భద్రత కార్యచరణ కార్యక్రమం



**శ్రీరంగాపురం జనవరి 9 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు రహదారి భద్రత కార్యక్రమం నిర్వహించినట్లు వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ అడ్వకేట్ కళ్యాణి తెలిపారు.ఈ సందర్భంగా వారితోపాటు ఎస్సై హిమబిందు,గ్రామ సర్పంచ్ మదిలేటి,మండల కోఆర్డినేటర్ కల్పన మరియు వాహనదారులు రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వంటి ప్రాథమిక సురక్షిత మార్గాలను పాటించాలని,తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలను అరికట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు,యువకులు,ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపరచాలి...



**చిన్న శంకరంపేట జనవరి 9 (మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట మండలం చందంపేటలో అంగన్‌వాడీ సేవల బలోపేతానికి కీలక అడుగు పడింది. సూపర్‌వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి పర్యవేక్షణ, సహాయక కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలు కేంద్రాల పనితీరును మెరుగుపరచాలని సర్పంచ్ నాయిని ప్రవీణ్ కోరారు. ఉపసర్పంచ్ నర్సింలు, కార్యదర్శి పద్మ, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, స్వప్న, భవానితో గ్రామ కార్యదర్శి పద్మ, ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు గౌతమి, లావణ్య, నరసింహులు, భూపాల్, రామకృష్ణ, స్వామి గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు

# పెబ్బేరు మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేస్తాం




**పెబ్బేరు.జనవరి09 (మన వార్త ప్రతినిధి)** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు గెలిచి పెబ్బేరు మున్సిపాలిటీపై బీజీపీ జెండా ఎగురవేస్తాం అని పెబ్బేరు పట్టణ బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో గత కొద్ది రోజులుగా బీజేపీ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నామని,వారి సమస్యలను పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ..బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని వారిలో సామాజిక స్పృహను నింపుతున్నరామని అన్నారు. బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో వారు సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. మంచినీరు, డ్రైనేజీ సమస్యలే ప్రధానంగా పెల్లబికుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను తామే ఇస్తున్నామని అధికార,ప్రతిపక్ష పార్టీలు గొప్పలు చెప్పుకున్నారు తప్ప.. నిధులను సక్రమ మార్గంలో ఖర్చు పెట్టలేదని గుర్తు చేశారు. పెబ్బేర్ లో ఉన్న కొన్ని వార్డుల్లో బీజేపీ బలంగా ఉందని..కాంగ్రెస్ పార్టీ నాయకులు నిధులు రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.వారు ఇచ్చే నిధులు కూడా పేపర్లకే పరిమితం అవుతున్నాయని.. ఎక్కడ కూడా పనులు పూర్తి స్థాయిలో చేయలేదని, ప్రధానమైన వనపర్తి రోడ్డు పనుల్లో కూడా చాలా అవకతవకలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. పెబ్బేరు మున్సిపాలిటీలో చెలిమిల్లను కలిపి అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే మేఘా రెడ్డి విడుదల చేయించిన నిధుల్లో చెలిమిల్ల గ్రామానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు శ్మశాన వాటిక లేక అంతిమ యాత్రకు ప్రజలు కష్టాలపాలవుతున్నారని అన్నారు. పెబ్బేరు పట్టణంలోని అన్ని ఆలయాల అభివృద్ధి పనులకు పుట్టినరోజు కానుకలుగా ఎస్డీఎఫ్ నిధుల నుంచి నిధులు ఇచ్చిన ఎమ్మెల్యేకు, చెలిమిల్ల కాంగ్రెస్ నాయకులకు చెలిమిల్ల గ్రామంలోని ఆలయాలకు, శ్మశానవాటికకు నిధులు ఇవ్వాలని గుర్తుకులేదా అని ప్రశనించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా గౌడ్, నాయకులు కంచ ఆంజనేయులు,రామకృష్ణ, శ్రీకాంత్, శివనారాయణ, సర్వేశ్వర్, రఘు, రవితేజ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు



**మధిర,జనవరి 9(మన వార్త):** కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు,మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ,ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు,కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు.మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు,చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు,అగ్రికల్చర్ పాలిటెక్నిక్,జనరల్ పాలిటెక్నిక్,ఐటిఐ ని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్,ట్రెజరీ,బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది, సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.

# వంట సిబ్బందికి వైద్య పరీక్షలు..




**జమ్మికుంట, జనవరి 09( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాల,వసతి గృహాలలో పనిచేస్తున్న వంట సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు.నిజిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి మరియు విద్యా అధికారుల ఆదేశాల మేరకు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, మండల విద్యా శాఖాధికారిణి హేమలత ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మరియు పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు అన్ని హాస్టల్ల లో పనిచేస్తున్న వంట సిబ్బందికి శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సిబ్బందికి అసంక్రమిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం,ఓరల్ క్యాన్సర్, సర్వేయికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సీజనల్ వ్యాధుల పై డాక్టర్ వరుణ అవగాహన కల్పించారు. అనంతరం వంట సిబ్బందికి వైద్య పరీక్షలు 68మందికి నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు.చేతుల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వంట సిబ్బందికి అవగాహన కల్పించారు. వంట గదిలో సామానుల నిల్వల గురించి అవగాహన కలిగి వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారిణులు డాక్టర్ వరుణ, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, మండల విద్యా శాఖాధికారి హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రాధ, మంజుల ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, వంట సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టినట్లయితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవు



**సిద్దిపేట జిల్లా, జనవరి 9, మన వార్త ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టినట్లయితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ కార్యాలయ సముదాయం ( ఐ డి ఓ సి ) సమావేశ మందిరంలో, షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ల్యాండ్ & అట్రాసిటీ కేసులపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు.నిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణచివేతకు గురైన ఎస్సీ,ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా పనిచేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. సమస్య పరిష్కారం కోరుతూ వచ్చే బాధితుల పట్ల సానుకూలంగా స్పందించి, వారి వాదనను శ్రద్ధగా వినడమే సమస్యకు సగం పరిష్కారమని పేర్కొన్నారు.నిప్రభుత్వం మంజూరు చేసే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు లబ్ధిదారులకు పూర్తిగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎక్కడైనా నిధులు దుర్వినియోగమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో 2022 నుంచి 2025 వరకు 355 అట్రాసిటీ కేసులు నమోదవగా, వాటిలో 328 కేసుల్లో బాధితులకు పరిహారం అందించామని, వివిధ కారణాల వల్ల 27 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.నిగురుకుల పాఠశాలల మరమ్మతులకు సంబంధించిన నివేదికను కమిషన్‌కు సమర్పించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల విద్యార్థులకు అందించాల్సిన బ్యాగులు, పుస్తకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవతో 25 శాతం బడ్జెట్ విడుదల జరిగిందని, మిగతా బడ్జెట్ ను మార్చి చివర్లోగా అందిస్తామని తెలిపారు అన్నారు.



జిల్లా అధికారులు స్కూళ్లను పరిశీలించి విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.నిరాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా తర్వాత అత్యధికంగా (సుమారు 17) గురుకులాలు ఉన్న జిల్లా సిద్దిపేట అని పేర్కొంటూ, ఈ స్కూళ్లలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి వేతనాల మంజూరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. జనవరి చివరి వరకు 6 నెలల పెండింగ్ వేతనాలు త్వరలోనే చెల్లిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం హైజనిక్ భోజనం అందించాలని, వివిధ సబ్సిడీ పథకాల అమలులో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.గ్రామాలలో గోడౌన్‌లు, మహిళా సంఘాల భవనాలు, పంచాయితీ భవనాల నిర్మాణానికి సంబంధించి, సంబంధిత అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా పనులు చేపట్టాలని సూచించారు. అలాగే అక్బర్‌పేట□భూంపల్లి ప్రాంతంలో పాత విద్యుత్ లైన్ మార్చి, నూతన విద్యుత్ లైన్ మరమ్మతులకు సంబంధించిన ఎస్టిమేట్స్ ను ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని, నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు. అలాగే భూంపల్లి పరిధిలో కూలిపోయే ప్రమాదంలో ఉన్న రెండు వాటర్ ట్యాంకుల స్థానంలో కొత్త ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కర్మచారి, పారిశ్రామిక కార్మికులకు ఇన్స్యూరెన్స్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసేలోపు వాటిని రెన్యువల్ చేయించాలని సూచించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రాలను ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు.నిజనవరి నెలాఖరులోగా ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎటువంటి పైరవీకి తావు లేకుండా ఎల్□1, ఎల్□2, ఎల్□3 విభాగాలుగా లబ్ధిదారులను విభజించి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు వివరించారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, జిల్లాలో నమోదయ్యే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం దిశగా జిల్లా యంత్రంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా షెడ్యూల్డ్ కులాల తెగలకు సంబంధించి 2023 నుండి 2025 వరకు 28 కేసులు కమిషన్ సూచించగా వాటి దశల వారీగా పరిష్కరించడం జరుగుతుంది తెలిపారు. సీపీ సాధన రష్మీ పెరుమాళ్,మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు సంబంధించిన అంశాల్లో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్లు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కొంకటి లక్ష్మీనారాయణ, అడిషనల్ డిసిపి, ఆర్డీఓలు, ఏసీపీలు, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 09 (మన వార్త ప్రతినిధి):** ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం సిఎం కప్ క్రీడలు 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో డిసిపి ఎ భాస్కర్, ఎసిపి ప్రకాష్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సిఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలో కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని తెలిపారు. సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## 'రాజాసాబ్' సమీక్ష: ప్రభాస్ మళ్లీ వింటేజ్‌లో మెరిశాడా



**హైదరాబాద్** బాహుబలి తర్వాత భారీ ప్రతిష్ఠాత్మక కథలతోనే కనిపించిన ప్రభాస్‌ను మళ్లీ వింటేజ్ రూపంలో చూడాలన్న అభిమానుల ఆశకు 'రాజాసాబ్' కొంతవరకు సమాధానం ఇస్తుంది. దర్శకుడు మారుతి తెరకెక్కించిన ఈ చిత్రం భయానక కల్పిత కథా నేపథ్యంతో రూపొందింది. నాయనమ్మకు జరిగిన అన్యాయానికి మనవడు చేసే పోరాటమే కథ సారాంశం. అల్జీమర్స్‌తో బాధపడే గంగాదేవి పాత్రలో జరీనా వాహెబ్ భావోద్వేగాన్ని పండించారు. ఆమె భర్త కనకరాజు పాత్ర చుట్టూ తిరిగే రహస్యాలు కథకు ఆసక్తిని కలిగిస్తాయి. అడవిలోని రాజమహల్‌కు హీరో అడుగుపెట్టిన తర్వాత కథ అసలు మలుపులు తిరుగుతుంది.నిప్రారంభంలో రాజమహల్ ప్రవేశ ఘట్టం ఉత్కంఠను రేపినా, మధ్య భాగంలో కథనం కొంత నెమ్మదిగా సాగుతుంది. హీరోయిన్ల పాత్రలు కథలో బలంగా కలవకపోవడం మైనస్‌గా మారింది. రెండో భాగంలో దర్శకుడు ఆలోచించిన అసలు భావన తెరపైకి వచ్చినా, కొన్ని చోట్ల స్పష్టత లోపిస్తుంది. అయితే ముగింపు ముందు ఘట్టం, ముగింపు భాగం సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయి.నిప్రభాస్ వింటేజ్ లుక్‌లో, సరదా హావభావాలతో కనిపించడం అభిమానులకు పెద్ద ప్లస్. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన నటన ఆకట్టుకుంటుంది. సంజయ్ దత్ పాత్రకు గంభీరత ఉన్నా, మరింత బలంగా మలిచుంటే ప్రభావం పెరిగేది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ అందంగా కనిపించినా వారి పాత్రలకు ప్రాధాన్యం తక్కువ. సహాయ నటులు కొన్ని చోట్ల వినోదాన్ని పంచారు.నిసంగీతం, నేపథ్య స్వరాలు భావోద్వేగాన్ని పెంచాయి. రాజమహల్ సెట్ వైభవంగా ఉంది. ఛాయాగ్రహణం, దృశ్య ప్రభావాలు కథకు తగిన స్థాయిలో ఉన్నాయి. మొత్తంగా 'రాజాసాబ్' సంపూర్ణంగా అంచనాలను అందుకోకపోయినా, ప్రభాస్ అభిమానులకు వింటేజ్ ఆనందాన్ని, చివరి భాగంలో ఉత్కంఠను అందించే సంక్రాంతి చిత్రంగా నిలుస్తుంది.

## ఆస్కార్ అకాడమీలో 'భ్రమయుగం' ప్రత్యేక ప్రదర్శన..



**హైదరాబాద్** మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన హారర్ థ్రిల్లర్ చిత్రం 'భ్రమయుగం' అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అకాడమీ మ్యూజియంలో ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. లాస్ ఏంజెల్స్‌లో ఫిబ్రవరి 12న జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ సినిమా ప్రదర్శనకు ఎంపిక కావడం భారతీయ సినిమాకు గర్వకారణంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన అత్యుత్తమ చిత్రాలను మాత్రమే ప్రదర్శించనుండగా, అందులో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ చిత్రంగా 'భ్రమయుగం' రికార్డు సృష్టించింది.ని1850 కాలం నేపథ్యంగా రూపొందిన ఈ చిత్రం అధికారం, అత్యాశ చుట్టూ తిరిగే మానసిక సంఘర్షణలను గాఢంగా ఆవిష్కరిస్తుంది. పూర్తిగా నలుపు తెలుపు రూపంలో తెరకెక్కిన ఈ సినిమాలో దృశ్యాల విన్యాసం, ధ్వని రూపకల్పన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు రాహుల్ సదాశివన్ ఈ కథను అత్యంత ప్రభావవంతంగా తెరపై ఆవిష్కరించారు. మమ్ముట్టి తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటనను కనబరిచిన చిత్రాల్లో ఇది ఒకటిగా సినీ విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్ కీలక పాత్రల్లో నటించి కథకు బలం చేకూర్చారు. అంతర్జాతీయ వేదికపై 'భ్రమయుగం' సాధించిన ఈ గౌరవం మలయాళ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిందని సినీ వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

## శ్రేయాస్ అయ్యర్ మెడికల్‌గా ఫిట్



**ముంబై** టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ పూర్తిగా కోలుకున్నట్లు తాజా సమాచారం వెలువడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడిన ఆయన, ప్రస్తుతం పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌ను సాధించినట్లు బెంగళూరులోని ప్రతిభా కేంద్రం నివేదిక వెల్లడించింది. దీంతో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆయన ఆడేందుకు మార్గం సుగమమైంది.నిగాయం తర్వాత జాగ్రత్తగా పునరావాస చికిత్స పొందిన శ్రేయాస్ అయ్యర్, తాజాగా జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొని రెండు మ్యాచ్‌లు ఆడారు. అక్కడ ఆయన శారీరక స్థితిని నిపుణులు నిరంతరం పరిశీలించారు. ప్రతిభా కేంద్రం ఇచ్చిన నివేదికలో ఆయన అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడేందుకు పూర్తిగా అర్హుడని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.నిఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో క్యాచ్ అందుకునే ప్రయత్నంలో కిందపడిన సమయంలో అయ్యర్‌కు ఉదర భాగంలో గాయం అయింది. స్ప్లీన్‌కు దెబ్బ తగలడంతో అక్కడే శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. చికిత్స అనంతరం క్రమంగా కోలుకున్న ఆయన, ఇప్పుడు పూర్తి స్థాయిలో మళ్లీ మైదానంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. జనవరి 11 నుంచి ప్రారంభమయ్యే కివీస్‌తో వన్డే సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## మలేషియా ఓపెన్ సెమీఫైనల్స్‌కు పీవీ సింధు



**కౌలాలంపూర్** ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మలేషియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీఫైనల్స్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన అకనే యమగుచీ గాయంతో మ్యాచ్‌ను మధ్యలోనే వదిలివేయడంతో సింధు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగింది.నిఈ మ్యాచ్ తొలి గేమ్‌లో పీవీ సింధు 21–11 తేడాతో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మోకాలి వద్ద బెల్ట్‌తో ఆడుతున్న అకనే యమగుచీ తొలి గేమ్ అనంతరం ఆట కొనసాగించలేక వెనక్కి తగ్గింది. దీంతో సింధుకు సెమీఫైనల్ టికెట్ ఖరారైంది.నిప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 18వ స్థానంలో ఉన్న పీవీ సింధు గాయం నుంచి కోలుకున్న తర్వాత ఈ టోర్నీలో పాల్గొనడం ఇదే తొలిసారి. కీలక మ్యాచ్‌లో విజయం సాధించి సెమీఫైనల్స్‌కు చేరుకోవడంతో సింధు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. మిగతా మ్యాచ్‌ల్లో కూడా అదే జోరు కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## కొండగట్టు అగ్నిప్రమాదం లోహో సర్వం కోల్పోయిన బాధితులకి చెక్కుల పంపిణి

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రూ :83,12,000 పంపిణి...**

**-కలెక్టర్ బి. సత్యప్రసాద్, మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం చేతుల మీద గా చెక్కుల పంపిణి...**

**కొండగట్టు, జనవరి 9 (మనవార్త ప్రతినిధి)** కొండగట్టులో ఇటీవల చోటు చేసుకున్న ఘోర



అగ్నిప్రమాదంలో తమ జీవనాధారాన్ని కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. కొండగట్టు లో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా దుకాణాలు, నివాసాలు దగ్ధమై తీవ్ర నష్టాన్ని చవిచూసిన నేపథ్యంలో, బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని భావించిన రాష్ట్ర ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అగ్నిప్రమాదంలో ఉపాధి కోల్పోయిన వ్యాపారులు, ఇళ్లను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి వారి పునరావాసానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కోల్పోయిన బాధితులకు చెక్కులు అందజేశారు. మెడిపెల్లి సత్యం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందేలా చేసారు.ఈ ఆర్థిక సాయం వల్ల బాధితులు మళ్లీ సాధారణ జీవితానికి చేరుకునేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి నియోజక వర్గ ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం, మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, కలెక్టర్ బి. సత్యప్రసాద్, సర్పంచ్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ భద్రత చర్యలు, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన అన్ని సహాయ చర్యలు కొనసాగుతాయని ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్ అందజేత మర్రిరాజశేఖర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 9మన వార్త:** అల్వాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి యాదమ్మ నగర్‌కు చెందిన శంకరమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 30,000 విలువైన చెక్‌ను శుక్రవారం అందజేశారు.నిఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న శంకరమ్మకు అండగా నిలిచిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ ప్రభుత్వం తరపున సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఈ సహాయం అందించబడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ముఖ్యంగా పేదలు వైద్య కారణాలతో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయ నిధి ద్వారా వేగంగా సహాయం అందిస్తున్నాం. భవిష్యత్తులో కూడా అవసరమైతే తప్పకుండా తోడుగా ఉంటాం అని తెలిపారు.నిఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, సుధాకర్, సదానంద్, వీరేశ్ తదితరులు పాల్గొని, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.నిప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సేవలను యాదమ్మ నగర్ ప్రజలు ప్రశంసించారు.

## యువజనదినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు..

**-అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతి ప్రదానం...**

**ఇల్లంతకుంట,జనవరి 09 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామం




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు యువజనదినోత్సవం (జనవరి 12) సందర్భంగా "స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశం"అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో తరుణ్ ప్రథమ,సాయి రోహిత్ ద్వితీయ,జె.అరవింద్ తృతీయ స్థానాలు సాధించగా,సీనియర్ విభాగంలో వర్షిత ప్రథమ,స్నిగ్ధ ద్వితీయ,రుతిన్ సాయి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు నూతనంగా ఎన్నికైన అనంతారం సర్పంచ్,ఉపసర్పంచ్‌ల సమక్షంలో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,పీ.ఎస్. హెచ్.ఎం.సత్యనారాయణ రెడ్డి,సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,ఉపసర్పంచ్ కదం జయంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని,విద్యార్థులు కష్టపడి చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అలాగే ఇటీవల గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి ఒలింపియాడ్ ఇంగ్లిష్ స్పీచ్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన అనంతారం పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని జె. వర్షితను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు.

## చిన్నకోడూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియనునిక్షేత్రస్థాయిలో పరిశీలన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట జిల్లా, జనవరి 9, మన వార్త ప్రతినిధి** చిన్నకోడూర్ మండలం అనంత సాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి,




క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, చిక్కుడుకాయ, సాంబారు, గుడ్డు వంటలను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు కొలత ప్రకారం అందించి రుచికరంగా వంటా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఫుడ్ చెకింగ్ టిచర్ ను ఆదేశించారు. పాఠశాల సమయ వేళల్లో విద్యార్థుల ను ఎట్టి పరిస్థితుల్లో బయటికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చూసుకోవాలి. విద్యార్థుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. రోజు ఆహారం రుచికరంగా ఉంటుందా, సరిపోతుందా అని ఆరా తీశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. నిఅనంతరం ప్రాంగణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అడ్మిషన్లు పెంచేలా బోధన జరపాలని పిల్లలకు టిచర్ చెప్పింది శ్రద్ధగా వినేలా బోధించాలని తెలిపారు. మెను ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు.

## బాలికల పాఠశాలలో ఘనంగా ఆహారోత్సవం..



**జమ్మికుంట, జనవరి 09( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో ఆహారోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ ఆహారోత్సవాన్ని మండల విద్యాధికారి హేమలత ప్రారంభించారు.నిఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు సుమారు 125 రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ముఖ్యంగా బ్యక్ టూ ఫుడ్ అనే థీమ్‌తో ఈ ఆహారోత్సవాన్ని ఏర్పాటు చేయడం విశేషం. సంప్రదాయ, ఆరోగ్యకరమైన మరియు ఇంటి ఆహారాలపై విద్యార్థినీలు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినీలలో జట్టు పని, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం,మాట్లాడే నైపుణ్యం,బాధ్యతాభావం వంటి ముఖ్యమైన జీవన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా బాలికల కోసం ఇటువంటి కార్యక్రమాలు స్వయం ఆధారితత్వం మరియు నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ పిల్లలు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని,సంప్రదాయంగా వస్తున్న వంటకాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ ఈ ఆహారోత్సవం కేవలం వంటల ప్రదర్శన మాత్రమే కాదు,ఇది మా విద్యార్థినీలకు ఒక జీవన విద్యా వేదిక అని చెప్పారు. మనం తినే ఆహారం మన ఆరోగ్యం,మన ఆలోచనలు, మన జీవన దృక్పథంతో ఎంతగా సంబంధం ఉందో పిల్లలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు.తదుపరి పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు రామకుమారి ఏర్పాటు చేసిన హిందీ దివస్ వేడుకలను ఎంఈఓ సందర్శించి, విద్యార్థినీలు హిందీలో ప్రదర్శించిన కార్యక్రమాలను ప్రశంసించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీలు రంగవల్లులు, వివిధ రకాల ముగ్గులు వేసి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్‌ఎచ్ పై ఘోర రోడ్డు ప్రమాదం



**వాజేడు జనవరి 9 మనవార్త** జాతీయ రహదారి 163 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. ఏటూరునాగారం మండలంలోని రోయ్యూర్ గ్రామ సమీపంలో భారత్ పెట్రోల్ బంక్ వద్ద ప్రమాదం చోటుచేకుంది. వాజేడు మండలంలోని వాజేడు ప్రమానికి చెందిన కాకర్లపూడి వీరబాద్రరాజు ( 49 ) తన కారులో కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చిన వాహనలను తీసుకెళ్లే వాహనం దికొట్టింది.తీవ్ర గాయలతో వీరబాద్రరాజు మృతి చెందగా, గాయపడిన వారిని 108 లో ఏటూరునాగారం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రమాదంపై పోలీస్లు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం - సర్పంచ్ శ్రీవాణి హనుమంత్



**గజ్వేల్ జనవరి 09 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో 4 వ వార్డ్ లో విద్యుత్ మినీ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో ప్రజలకు ఇబ్బందిగా మారిన తరుణంగా గ్రామ సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ తక్షణం స్పందించి విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో విద్యుత్ సరఫరా జరిగే విధంగా కృషి చేశారు ఈ సందర్భంగా గ్రామస్థులు గ్రామ ప్రజలు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, వెంకటేష్ యాదవ్,ప్రసాద్,జి రాజు,రాఖీ తదితరులు పాల్గొన్నారు


## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వప్రధాన లక్ష్యం

**మంచిర్యాల, జనవరి 09 (మన వార్త ప్రతినిధి):**మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



కిషన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, శ్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ లతో కలిసి శ్రీనిధి రుణాలు, బ్యాంకు లింకేజ్ ల మంజూరు, రికవరీల పై జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, సెర్ప్ ఆధ్వర్యంలోని శ్రీనిధి సిబ్బంది, సామాజిక సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అన్ని రంగాలలో రాణించేందుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. జిల్లాలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను శ్రీనిధి రుణాల లక్ష్యం 42 కోట్ల రూపాయలకు గాను 46 శాతంతో 19 కోట్ల 47 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రికవరీలో భాగంగా 49 శాతం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రికవరీ పరంగా 25వ స్థానంలో కొనసాగడం జరుగుతుందని, జిల్లాలో తక్కువ రికవరీ ఉన్న మండలాల ప్రతినిధులు రికవరీ శాతాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. బ్యాంకు లింకేజీ విషయంలో 422 కోట్ల రూపాయలకు గాను 311 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ చేయడం జరిగిందని, ఓవర్ డ్యూ 0.68 శాతంగా నమోదు అయిందని, ఈ క్రమంలో సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకుని తక్కువ ప్రగతి సాధించిన మండలాలు వృద్ధి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. బ్యాంకుల వద్ద నుంచి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండలాల వారిగా కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల పని తీరు పరిశీలించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సిసి కార్నర్ లో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించడం జరుగుతుందని, ఇందులో మొదటి బ్యాచ్ లో ప్లంబింగ్, శానిటేషన్ పై నెల రోజుల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18-45 సంవత్సరాల మధ్య వయసు గల గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో డిమాండ్ ఎక్కువగా ఉన్న పనులకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట జిల్లా,జనవరి 9, మన వార్త ప్రతినిధి** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం తంగలపల్లి శివారులో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.నిభవన నిర్మాణ పనులు షిఫ్ట్ ల వాళ్లగా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్,నిపాఠశాలలో తరగతి గదుల నిర్మాణం తో పాటు హాస్టల్ భవనాలు కూడా సమాంతరంగా పనులు జరగాలని అధికారులకు సూచించిన మంత్రి నిపాఠశాల భవనాల చుట్టూ ప్రహరీ, రోడ్డు నిర్మాణాలు చేయాలని సూచించారు.నియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ 30 ఎకరాల్లో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతుంది.నిపాఠశాల నిర్మాణ పనులు డైలీ వాళ్లు గా జరిగిన పనులపై జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

## ఎమ్మెల్యేను కలిసిన సిరికొండ గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ , గ్రామ పాలకవర్గం సభ్యులు



**నిజమాబాద్ జిల్లా సిరికొండని( మన వార్త) జనవరి 9** సిరికొండ మండల సర్పంచ్ సాయి చరణ్ , వార్డు సభ్యులు శ్రీ మురళి , శ్రీ శంకర్ , శ్రీ తిరుపతి గారు, శ్రీ రవిసునీత సిరికొండ గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా మోడల్ స్కూల్‌లో వర్షపు నీటి నిల్వ (రైన్ వాటర్ స్టోరేజ్) సమస్యపై, అలాగే మూడు కల్వర్టుల నిర్మాణం అవసరమని చర్చించారు. ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల తరగతి గదులు సరిపోకపోవడంతో అదనంగా రెండు క్లాస్ రూములు నిర్మించాలని వినయపూర్వకంగా అభ్యర్థించారు.నిఅదేవిధంగా సిరికొండ గ్రామానికి ఐటీఐ కళాశాల మంజూరు చేయాలని కోరారు. పోచమ్మ దేవాలయం నుండి ధోన్ల వాగు వరకు రెండు వైపులా కొత్త డ్రైనేజీ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ భవనం నిర్మించాలని కోరారు. గ్రామంలో మూడు చోట్ల శ్మశానవాటికల నిర్మాణం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు.నిగ్రామ అవసరాల దృష్ట్యా నాలుగు ాన్టూ= వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని, ఒక్కొక్కటి లక్ష లీటర్ల సామర్థ్యంతో ఉండాలని కోరారు. అలాగే గ్రామంలో లైబ్రరీ భవనం నిర్మించాలని అభ్యర్థించారు. బైపాస్ రోడ్డులో 33 కేవీ విద్యుత్ లైన్ ఇళ్ల మధ్యగా వెళ్లడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, కొన్ని ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కూడా తెలిపారు.నిఈ అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించిన గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ డా. భూపతి రెడ్డి , సిరికొండ గ్రామ అభివృద్ధిని పటిష్టంగా ముందుకు తీసుకువెళ్లేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి




**–సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. రామకృష్ణ...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ని( మన వార్త) జనవరి 9** విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నియమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. విద్యార్థులు వాహనాలు నడపరాదని 18 సంవత్సరాల కన్నా చిన్న వారు వాహనాలు నడిపితే జువనైల్ హోం నకు పంపడమే కాకుండా వారి తండ్రులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు ఇతర వాహనాలు నడుపునపుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకూడదని,జాగ్రత్తగా వేగ నియంత్రణ పాటిస్తూ వాహనాలను నడుపాలన్నారు.ఈ సందర్భంగా స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపైన రూపొందించిన గోడ ప్రతులను ఎస్. ఐ. ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు సిరికొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వివిధ చోట్ల రోడ్డు భద్రత అవగాహన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కిడ్స్ పార్క్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**– కిడ్స్ పార్క్ స్కూల్ కారస్పాడెంట్ జాకిర్ హుస్సేన్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండని( మన వార్త) జనవరి 9** సిరికొండ మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. దాని తర్వాత విద్యార్థుల చే గాలిపటాలను ఎగరవేసి ఆనందంగా గడిపారు. ఉదయం నుండి రంగురంగులతో పాఠశాలను ముస్తాబు చేసి భోగిమంటలతో ఆడుతూ పాడుతూ ఆనందంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ తెలుగు పండుగలలో సంక్రాంతి పండుగ ఎంతో ప్రాధాన్యతతో కూడుకుందని అన్నారు. ఈ పండుగలో ఇంటిల్లిపాది సభ్యులందరూ పిండి వంటలతో వంటకాలు చేసి ఆరోజు ఆనందంగా గడుపుతారని,ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పడం, కుటుంబ సంబంధాలను బలోపేతం చేసుకోవడం, చెడును విడిచిపెట్టి మంచిని ఆహ్వానించడం, కొత్త శక్తితో ఉత్సాహంగా జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడమే ప్రధానం అని పిల్లలతో అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మాణిక్ ప్రదర్శన



**సిద్దిపేట జిల్లా, జనవరి 9, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మరకు మండల్ రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మాణిక్ ప్రదర్శన జనవరి 7, తేదీ నుండి జనవరి 9, మూడు రోజుల పాటు జరిగినవి. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట నుండి పాల్గొన్న బహుళ ప్రయోజ వ్యవసాయ పనిముట్టు అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లే పల్లి శ్రీనివాస్, మండల విద్యాధికారి వెంకట రాములు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.


## జిల్లాలో 20 మంది యువతకు కారుణ్య నియామకాలు



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 09 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో 20 మంది యువతను కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలలో నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తూ, ఆకస్మాత్తుగా మరణించిన వారి కుటుంబ పోషణ నిమిత్తం ఆయా కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ చిలుక నాగరాజు



**చిన్నశంకరంపేట జనవరి 9 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలశీ సూరారం గ్రామంలో శుక్రవారం సాదుల కృష్ణ కుమారుడు నవీన్ కు ఆడబిడ్డ పుట్టగా ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలో భాగంగా సర్పంచ్ చిలుక నాగరాజు 5116 రూపాయలు చెక్కును శుక్రవారం సూరారం పద్మశాలి సంఘం అధ్యక్షులు సాదుల ప్రభాకర్ ఆధ్వర్యంలో పాప నామకరణం రోజు చెక్కును అందించారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్ ఇచ్చిన ఉదాదతను అభినందిస్తున్నారు. మరియు గ్రామపంచాయతీలో సర్పంచ్ గా అభ్యర్థిగా నిలబడ్డ నేను ఇచ్చిన హామీలల్లో మంచినీటి కొరత, డ్రైనేజీ గ్రామాని,శుభ్రపరచుట వంటి కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, అయ్యోరి లక్ష్మణ్ ,ఉప సర్పంచ్ మల్లేశం, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, మచ్చ సిద్ధిరాములు, పిట్టల చిన్న పెంటమ్మ యాదగిరి రమణ బోయిన స్వప్న ఆంజనేయులు బోన్ల జ్యోతి మహిపాల్ బోళ్ళ బిక్షపతి సిద్ది రెడ్డి గారి గోవర్ధన్ రెడ్డి ఎండి సల్లావుద్దీన్ చింతల భూపాల్ ,చిన్న శంకరం పేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు తల కొక్కుల శ్రీనివాస్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ప్రభాకర్, కృష్ణ, రవి, నందాల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు, బడుగుల జీవితాల్లో వెలుగు రేఖ...



**– వికృర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు....**

**వేములవాడ జనవరి 09 (మన వార్త)** భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు, బడుగుల జీవితాల్లో వెలుగు రేఖగా నిలిచిన విద్యావేత్త, సంఘసంస్కర్త ఫాతిమా షేక్ 195 వ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ ఆర్బన్ కాలనీ వేములవాడలో ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నిఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " మానవ హక్కులంటే, సమాజంలోని అన్ని వర్గాల హక్కులని, ముఖ్యంగా బలహీన వర్గాలు, మహిళలు, పిల్లల హక్కులని, వాటి సాధనకు అక్షరమే ఆయుధమని నమ్మిన సమాజ సేవకురాలు ఫాతిమా షేక్ అని, సావిత్రిబాయి పూలేతో కలిసి అణగారిన వర్గాల మహిళలు, పిల్లలకు అక్షరజ్ఞానం ప్రసాదించిన విద్యాదాత అని, ఆధునిక భారత విద్యారంగానికి మార్గదర్శకురాలు అని, మనువాద, అగ్రవర్ణ భావజాలికులు సంప్రదాయం పేరుతో శూద్రులకు విద్యను నిరాకరించినప్పుడు ఆ హక్కు కోసం గల మెత్తిన ధీరవనిత ఫాతిమా షేక్ అని, సావిత్రిబాయి, జ్యోతిరావు పూలేతో కలిసి విద్యాభివృద్ధికి పాటుపడిన త్యాగమయి ఫాతిమా అని, పూలే నేతృత్వంలోని సత్యశోధక్ ఉద్యమంలో భాగస్వామి ఆమె అయ్యిందని,1848 లో దళిత పిల్లలు, మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడానికి ప్రయత్నించినప్పుడు , మత వ్యతిరేక చర్య గా పేర్కొంటూ పూలే దంపతులను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బహిష్కరించినపుడు ఫాతిమా షేక్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ వారికి సహాయం చేసి ఆదుకున్నారని, పూలే ఆలోచన నుంచి ప్రేరణ పొందిన ఉస్మాన్ , తన సోదరికి ఉపాధ్యాయురాలిగా శిక్షణ ఇప్పించారని, సావిత్రిబాయి తో పాటు ఫాతిమా కూడా ఆధిపత్య వర్గాల నుంచి సామాజిక పరంగా అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, ఎందుకంటే వారు దుర్మార్గమైన నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడారని, విద్యాభివృద్ధి జరగాలంటే విద్యాసంస్థలు సజీవంగా ఉండాలని, వాటిని నిర్మూలించడానికి మనువాదులు విశ్వ ప్రయత్నాలు చేసినప్పుడు వాటిని కాపాడుకోవడానికి ఫాతిమా చేసిన కృషి అసమానమైనదని, ముస్లిం మైనార్టీలు అనుసరించే ఇస్లాం ధర్మం స్త్రీ విద్యను వ్యతిరేకించినప్పటికీ, ఇస్లాం తెలియని ముస్లింల నుంచి, అగ్రకుల హిందువుల నుంచి ఫాతిమా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారని, అనేక ఆటుపోట్లు, అవమానాలు చవిచూశారని, అయినా ఆమె అకుంఠిత దీక్షతో దళితులు, ఆదివాసీల, స్త్రీల, పిల్లల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి చరిత్రలో నిలిచిపోయారని, 2014లో మహారాష్ట్ర ప్రభుత్వం ఫాతిమా షేక్ సేవలను గుర్తించి సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ కలాం తో పాటు ఆమె సంక్షిప్త పరిచయాన్ని రాష్ట్ర పాఠ్య పుస్తకాలలో పొందుపరిచిందని, 2021 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఫాతిమా గురించిన పాఠాన్ని ఎనిమిదో తరగతిలో ప్రవేశపెట్టిందని, 2022 లో ఫాతిమా జయంతి సందర్భంగా గూగుల్ ఇండియా ప్రత్యేక డూడల్ ద్వారా ఆమె సేవలను స్మరించిందని, కాస్త ఆలస్యమైన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆమెకు లభించిన సమున్నత గుర్తింపు ఇది అని, అక్షరాన్ని అమితంగా ప్రేమించి, అణగారిన వర్గాలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి, అలుపెరుగని పోరాటం సలిపిన ఫాతిమా షేక్ విస్తృత చరిత్రను మరింతగా పరిశోధించి భావితరాలకు అందించాల్సిన అవసరం మేధావులు, చరిత్రకారులపై ఉందని" పేర్కొన్నారు . నిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన సింగిరెడ్డి పద్మారెడ్డి



**–ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 9, మనవార్త.** జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ డివిజన్ మణికంఠ నగర్ కాలనీలో శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మణికంఠ నగర్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద మధ్య,తరగతి విద్యార్థులకు సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యా బోధన చేస్తున్న స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు.

## గౌతమ్ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**–పల్లెటూరిని తలపించిన పాఠశాల ప్రాంగణం...**

**వేములవాడ జనవరి 09 (మన వార్త)** వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ముందస్తు వేడుకలు కనువిందు చేశాయి. విద్యార్థులంతా రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పండుగ శోభను తీసుకొచ్చారు. పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. విద్యార్థులు ఉత్సాహంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి ముచ్చటగొలిపారు. సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను చాటిచెప్పేలా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ.. మన పూర్వీకులు అందించిన గొప్ప సంస్కృతిని, సంప్రదాయాలను నేటి తరం పిల్లలకు పరిచయం చేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆధునిక కాలంలో పిల్లలు తమ మూలాలను మర్చిపోకుండా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు వారిలో స్ఫూర్తిని నింపుతాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ఆటపాటలు, కేరింతలతో పాఠశాల మైదానమంతా ఒక పల్లెటూరిని తలపించింది. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ హరికిషన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి



**వేములవాడ జనవరి 09 (మన వార్త)** వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..నివారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు..నిరానున్న ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు..28 వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు..పట్టణంలో 42 కుల సంఘాలకు సుమారు 6 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు..మీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడుతానని తెలిపారు..వెనుకబడిన వేములవాడను అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు..ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి ప్రతి పక్షాలు చేస్తున్న దృష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారుడ

## అనారోగ్యంతో మృతి చెందిన జీపీ కార్మికుడి కుటుంబానికి సీపీఎం ఆర్థిక భరోసా...



**బోయినపల్లి మండలం జనవరి 09 (మన వార్త)** బోయిన్ పల్లి మండలంలోని రత్నంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఎదురుగట్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని సీపీఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా గ్రామ సేవలో నిమగ్నమైన మల్లయ్య మరణం బాధాకరమని పేర్కొంటూ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ మరియు జిల్లా నాయకులు రామంచ అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల భద్రత మరియు హక్కుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. విధి నిర్వహణలో ఉ ండి చనిపోయిన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం గానీ, ప్రభుత్వ పరంగా తక్షణ సాయం గానీ అందకపోవడం బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించి, మల్లయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు..



**–ఫుడ్ ఫెస్టివల్ లో పిల్లల వంటకాలు...**

**జమ్మికుంట, జనవరి 09( మన వార్త ప్రతినిధి):** ముందస్తు సంక్రాంతి వేడుకలు కొత్తపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు.రంగురంగుల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దిన బాలికలు, పతంగులతో సరదా సరదాగా ఆటలాడిన బాలురు తెలంగాణ ప్రాంత ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజూమ్ సూచించినారు. తెలంగాణలో జరుపుకునే అన్ని పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రాధాన్యత సంతరించుకున్నదని, రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంటలు తన చేతికి రావడంతో ప్రతి రైతు ఇంట్లో ఆనందోత్సవాలు నిండి ఉంటాయని కొత్తగా వచ్చిన ధాన్యముతో ప్రసాదాలు వండి దేవునికి నివేదన చేయడం జరుగుతుందని,ఆ తర్వాతనే ఆ ధాన్యాన్ని రైతులు వాడుకుంటారని అలాగే రైతులు నిత్యం వాడుకునే పనిముట్లను, ఎడ్లను అలంకరించి దేవుని ప్రార్థనలో పాల్గొనడముతో ప్రకృతి ఆరాధన కనబడుతుందని పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రాజేందర్, జి.రమేష్, ఎన్. సంతోష్ కుమార్,బి. ఐలయ్య,ఆర్. స్వామి, ఏ. స్రవంతి జి.రేణుక విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం జరిగిన ఫుడ్ ఫెస్టివల్ అందరిని అకర్శించింది.

## వేములవాడ భీమేశ్వర ఆలయ హుండీ లెక్కింపు: 15 రోజుల్లో రూ. 1.15 కోట్ల ఆదాయం



**వేములవాడ జనవరి 09 (మన వార్త)** వేములవాడలోని అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో గత 15 రోజుల హుండీ ఆదాయాన్ని అధికారులు వెల్లడించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆలయానికి భారీ ఆదాయం సమకూరింది. మొత్తం 1 కోటి 15 లక్షల 17 వేల 894 రూపాయల నగదు లభించింది. నగదుతో పాటు 32 గ్రాముల మిశ్రమ బంగారం, 3 కిలోల 100 గ్రాముల మిశ్రమ వెండిని భక్తులు మొక్కుబడిగా చెల్లించుకున్నారు.నిఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి, ఇన్ చార్జ్ ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ ల పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు మరియు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొని లెక్కింపును పూర్తి చేశారు.

## హంసిణి డిజి స్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు...



**వేములవాడ జనవరి 09 (మన వార్త)** స్థానిక హంసిణి డిజి స్కూల్‌లో శుక్రవారం నాడు ముందస్తుగా సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగోలి (ముగ్గుల) పోటీలను నిర్వహించగా, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులను వేసి భారతీయ సంస్కృతి, సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించారు.నిపిల్లలు వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకోగా, పండుగ వాతావరణం పాఠశాలలో సందడి నెలకొంది. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులు అందజేసి అభినందించారు.నిఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొంది.


## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి..




**–హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు...**

**జమ్మికుంట/హుజూరాబాద్,జనవరి09( మన వార్త ప్రతినిధి):** రోడ్డుభద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు సూచించారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు.రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం జాతీయ రోడ్డు భద్రతా మాసంలో పాదచారుల భద్రత కోసం, జీబ్రా క్రాసింగ్‌లను గుర్తించి, వాటిని ఉపయోగించాలని ప్రచారం చేయాలి.పాదచారుల బోర్డులు ఏర్పాటు చేసి,ఆగి, చూసి, ఎడమ,కుడి, ఎడమ వంటి నియమాలు పాటించాలన్నారు. ఫుట్‌పాత్‌లు వాడాలి.సెల్ ఫోన్ వాడకం, హడావిడిని తగ్గించి, రాత్రిపూట లైట్ వాడాలి,డ్రైవర్లు పాదచారులను గౌరవించాలి, ప్రమాదాలు తగ్గించి, సురక్షితమైన రోడ్లను నిర్మించడంలో కీలకమని అన్నారు. ఎల్లప్పుడూ జీబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించాలి, లేకపోతే వాహనాలు లేనప్పుడు మాత్రమే రోడ్డు దాటాలన్నారు.నిఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ సూత్రాలు పాటించాలని చెప్పారు. 12 సంవత్సరాల లోపు పిల్లలకు పెద్దలు సహాయం చేయాలి, ట్రాఫిక్ నియమాలపై వారికి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ కోటేశ్వర్లు, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా ఆరోపణలు రుజువైతే పాలకవర్గం మొత్తం రాజీనామాకు సిద్ధం: మల్లారం సర్పంచ్ సవాల్...




**వేములవాడ జనవరి 09(మన వార్త)** వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామంలో ఇసుక మాఫియా కోసం చెక్ డ్యాం కూల్చేశారంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని స్థానిక గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గతంలోనే సదరు చెక్ డ్యాం నిర్మాణం వరదల వల్ల కోతకు గురైందని, ఇటీవల జెసిబి అటువైపు వెళ్లిన సమయంలో అది మరింత శిథిలావస్థకు చేరుకుందే తప్ప ఎవరూ కావాలని కూల్చివేతలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. గ్రామంలోని వడ్డెర కాలనీ వాసులు కోళ్ల వ్యర్థాలు, మటన్ వ్యర్థాల వల్ల దుర్వాసన వస్తోందని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఫిర్యాదు చేయడంతో, ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ఆ వ్యర్థాలను గ్రామ శివారులోని పాడుబడిన బావిలో పూడ్చివేయడానికి ఆ రహదారిని ఉపయోగించుకున్నారని వివరించారు.నిప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములు నాణ్యత లోపంతో కొట్టుకుపోతే, రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఆది శ్రీనివాస్ వాటిని పునర్నిర్మించి సాగునీటి కష్టాలు తీరుస్తున్నారని కొనియాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్ష్యాధారాలతో సహా నిరూపించడానికి తాము సిద్ధమని, దమ్ముంటే సమయం, సందర్భం చెప్పాలని సర్పంచ్ సవాల్ విసిరారు. ప్రస్తుతం మల్లారం చెక్ డ్యాం మరమ్మతులు కూడా నీటిపారుదల శాఖ అధికారుల అనుమతితోనే నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఒకవేళ తాము ఇసుక మాఫియాకు పాల్పడినా లేదా ఏదైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లు రుజువైతే, గ్రామ సర్పంచ్‌తో పాటు పాలకవర్గం మొత్తం రాజీనామా చేయడానికి సిద్ధమని వారు స్పష్టం చేశారు. పత్రికా మరియు మీడియా సోదరులు కూడా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్తలు రాయాలని వారు కోరారు. ఈ సమావేశంలో వారివెంట గ్రామ ఉపసర్పంచ్ కొంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం శారీరక దారుఢ్యం



**రాజన్న సిరిసిల్ల, జనవరి – 09 (మన వార్త)** క్రీడలుస్నేహభావం.. శారీరక దారుఢ్యానికి దోహద పడుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు మూడురోజులుగా కొనసాగుతున్నాయి. 100, 200, 400, 800, 5 కిలోమీటర్ల పరుగు పందెం, క్రికెట్, వాలీబాల్, షెటిల్, క్యారం, చెస్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం ముగింపు పోటీలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్ పోటీలను ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ సురేష్ తో కలిసి ప్రారంభించారు. ని100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి తిరుపతి, రెండో బహుమతి శ్రీహరి, మూడో బహుమతి సురేష్ నిలిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో కంపెనీ ఏ జట్టు, ఎస్డీఆర్ఎఫ్ జట్టు రెండు రౌండ్లలో హోరాహోరీగా తలపడ్డాయి. రెండు రౌండ్లలో ఎస్డీఆర్ఎఫ్ జట్టు మంచి టీం వర్క్, సరైన పట్టుతో విజయం సాధించింది. విజేతలకు ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ బహుమతులు అందజేసి, అభినందించారు.నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. వార్షిక క్రీడలు రోజువారి ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉద్యోగుల అందరి మధ్య స్నేహభావం, జట్టుగా ఎలా గెలుపు సాధించాలి అనే విషయాలకు దోహదం చేస్తాయని తెలిపారు. ఆటలతో శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఫిట్ నెస్ ఎంత కీలకమో ఆటలు ఆడడం ద్వారా తెలుస్తుందని, రోజు యోగా, వ్యాయామం, నడక ఏదైనా తప్పనిసరిగా చేయాలని సూచించారు. తానూ 2019లో ఐపీఎస్ గా ఎంపిక అయి శిక్షణ తీసుకున్నానని, ఇక్కడ ఉన్న అందరినీ చూస్తే తానూ నేర్చుకున్న అంశాలు అన్ని గుర్తుకువస్తున్నాయని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఫిట్ నెస్, క్రమశిక్షణ తదితర అంశాలు నిత్య జీవితంలో ఉత్తమ ప్రతిభ చూపేందుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం, డ్రెస్ కోడ్ అనేది క్రమశిక్షణ, సేవ భావం, ప్రజల భద్రతకు తాము ఉన్నామనే భావన కలిగిస్తుందని తెలిపారు. బెటాలియన్, ఎస్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు వచ్చినప్పుడు బాధితుల రక్షణ, సురక్షిత ప్రాంతాలకు తరలింపు, ఎన్నికల బందోబస్తు, జాతరల వద్ద ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని ఇన్ ఛార్జ్ కలెక్టర్ కొనియాడారు.నికార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, సురేష్, ఆర్ఐలు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాం రావు, రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగైన మాజీ కౌన్సిలర్..



**జమ్మికుంట, జనవరి 09( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగశీ మృతి మోత్కూలగూడెం ప్రజలను తీవ్రంగా కలచివేసింది.ప్రజలకు మెరుగైన సేవలు అందించి తనకంటూ చరగని ముద్ర వేసుకున్నాడు.మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.7వ వార్డు ప్రజలు,పట్టణ ప్రజలు బంధువులు,స్నేహితులతో సారంగశీ నివాసం జనసంద్రమైంది.తలకొరివి పెట్టాల్సిన కొడుకు కాటికి వెళుతుంటే తల్లి తండ్రి గుండెలు అవిసెలా ఏడ్చారు.బంధు మిత్రులు కుమిలి కుమిలి ఏడ్చారు.ప్రజలు దుఃఖసంద్రంలో మునిగిపోయారు. చిరునవ్వుతో పలకరించే నిమంచి మనిషి అర్థాంతరంగా తనువు చాలించాడు అంటూ బోరున విలపించారు.పలువురు రాజకీయ నాయకులు నివాళులు అర్పించి అంత్యక్రియలలో పాల్గొన్నారు.